


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY







SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 11 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 1 అక్టోబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## మనమే రూటు మారుద్దాం!

- హెచ్-1బీ వీసా ఫీజు పెంపుతో భారత్‌లోని జీసీసీలవైపు అమెరికా దిగ్గజ కంపెనీల చూపు
- ఇక్కడ్నుంచీ కార్యకలాపాలను పెంచే ప్రణాళికలు
- గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీల్లో సగానికిపైగా.. అంటే 1700 జీసీసీలు ఒక్క భారతదేశంలోనే ఉన్నాయి.

5



## 68.5 లక్షల ఓటర్ల తొలగింపు

- బిహార్‌లో ఓటర్ల తుది జాబితా వెల్లడి
- కొత్తగా 21.53 లక్షల ఓటర్ల నమోదు
- మొత్తం ఓటర్ల సంఖ్య 7.42 కోట్లు

5



## కక్ష సాధించాలనుకుంటే.. నన్ను ఏమైనా చేయండి

- మా కార్యకర్తల జోలికి రావొద్దు
- తమిళనాడు సీఎం స్టాలిన్‌కు టీవీకే అధినేత విజయ్ విజ్ఞప్తి

# పరిశ్రమలతో రండి



**ఢిల్లీ సీఐఐ సదస్సులో ముఖ్యమంత్రి పిలుపు**

- రాష్ట్రాన్ని సందర్శించిన తర్వాతే పెట్టుబడులు పెట్టండి
- ఏపీలో అపార అవకాశాలు.. మాకు సుదీర్ఘ తీరప్రాంతం
- పరిశ్రమలకు అనుకూల విధానాలు...
- నైపుణ్యం కలిగిన యువశక్తి.. 'స్పీడ్'గా అనుమతులు
- విశాఖ భాగస్వామ్య సదస్సుకు తరలిరండి..
- సంస్కరణల శిల్పి చంద్రబాబు: కేంద్ర మంత్రి పీయూష్

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రానికి పెద్దఎత్తున మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మా రాష్ట్రాన్ని సందర్శించిన తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను కోరుతున్నాను. పెట్టుబడులను ఆకర్షించడంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్స్, డ్రోన్లు, ఏరో స్పేస్ హబ్‌లు మా ప్రాధాన్య రంగాలు. "మా రాష్ట్రానికి రండి. మా విధానాలు పరిశీలించండి. ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. భారత్‌లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రమని అన్నారు. సుదీర్ఘ తీరప్రాంతం, పరిశ్రమలకు అనుకూలమైన విధానాలతో కూడిన పెట్టుబడి-స్నేహపూర్వక వాతావరణం, సాంకేతిక నైపుణ్యం కలిగిన యువశక్తి వంటివి రాష్ట్రంలో ఉన్నాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్రంలో పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన - మిగతా2లో



## పూర్వోదయ నిధులివ్వండి

- వెనుకబడ్డ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ఆ నిధులే కీలకం
- నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు వినతి.. కేంద్ర జలశక్తి మంత్రి
- సీఆర్ పాటిల్‌తోనూ భేటీ.. పోలవరం పురోగతిని వివరించిన సీఎం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్రానికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఏపీపై - మిగతా2లో

## రాష్ట్రానికి మరో హైస్పీడ్ కారిడార్


- కోల్‌కతా - చెన్నై హైవేకి సమాంతరంగా..
- ఖరగ్‌పూర్ నుంచి చెన్నైకి నిర్మించేలా కసరత్తు
- అమరావతి రింగ్‌రోడ్ మీదుగా వెళ్లేలా ప్రణాళిక!
- పలు ఎలైన్‌మెంట్లు సిద్ధంచేయిస్తున్న మోర్త్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రానికి మరో హైస్పీడ్ కారిడార్ రానుంది. ప్రస్తుతం కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి-16 మన రాష్ట్రం మీదుగా వెళ్తుండగా, దీనికి సమాంతరంగా కొత్త హైవే నిర్మాణం జరగనుంది. సరకు రవాణాకు ప్రాధాన్య మిచ్చేలా పశ్చిమబెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి ఏపీ మీదుగా చెన్నైకి హైస్పీడ్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. దీని ఎలైన్‌మెంట్‌పై కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) కసరత్తు ఆరంభించింది. సలహా - మిగతా2లో

# గంటకో రైతు.. ఉరి కొయ్యకు!



- దళితులపై తీవ్ర దాడులు.. ఎక్కడ చూసినా కిడ్నాప్‌లు
- ఎన్సీఆర్బీ-2023 నివేదికలో సంచలన విషయాలు
- రోజుకు సగటున 30 మంది రైతన్నల బలవన్మరణం
- మోదీ హయాంలో దేశంలో అన్నదాతల దుస్థితి ఇది
- రైతు ఆత్మహత్యల్లో టాప్‌లో బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్రాలే
- బీజేపీ పాలనలో నేరాలకు అడ్డాగా మారుతున్న దేశం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

'అచ్చేదిన్' తెస్తామని గద్దెనెక్కిన కేంద్రంలోని మోదీ సర్కారు ప్రజలకు సచ్చేదినాలను చూయిస్తున్నది. బీజేపీ పాలనలో అన్నంపెట్టే రైతన్నకు దిక్కులేకుండా పోయింది. మహిళలను దేవతలుగా పూజించే ఈ పుణ్యభూమిలో ఆడబిడ్డలకు భద్రత కరువయ్యింది. దళితులపై దాడులు - మిగతా2లో




## ముగిసినా.. వానలే

- రాబోయే 3 నెలల్లోనూ విస్తారంగా వర్షాలు!
- సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జూన్ నుంచి సెప్టెంబరు వరకు విస్తారంగా వర్షాలు కురిశాయి. ఈ ఏడాది పోస్ట్ మాన్‌సూన్ (అక్టోబరు నుంచి డిసెంబరు వరకు) సీజన్‌లోనూ సాధారణం కంటే ఎక్కువ - మిగతా2లో

## కాంగ్రెస్ పాలనలో కమీషన్లు డబుల్



- ముడుపులు చెల్లిస్తేనే బిల్లుల చెల్లింపులు..
- బీజేపీలో 40% ఉంటే ఇప్పుడు 80 శాతం కమీషన్లు
- ముడుపులు ముట్టచెప్పనిదే బిల్లులకు మోక్షం లేదు
- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్యకు కాంట్రాక్టర్ల లేఖ
- ఏటీఎం సర్కారు అంటూ బీజేపీ తీవ్ర విమర్శలు

5

# రాష్ట్రానికి మరో హైస్పీడ్ కారిడార్

-మొదటిపేజీ తరువాయి

సంస్థను ఎంపికచేసి, ఈ హైవే.. ఎటువైపు, ఎలా వెళ్తే అన్ని విధాలా ప్రయోజనం ఉంటుందనేది అధ్యయనం చేయిస్తోంది. కోల్‌కతా–చెన్నై హైవేకి ఓ వైపు తీరప్రాంతం ఉంది. అందులో కత్తిపూడి–కాకినాడ నుంచి ఒంగోలు వరకు హైవే–216 ఉంది. దీంతో కోల్‌కతా–చెన్నై హైవేకి మరోవైపు హైస్పీడ్ కారిడార్ నిర్మాణం ఉండేలా చూడనున్నారు.

ఇది విశాఖపట్నం నగరానికి కొంత దగ్గరగా వెళ్తుంది. విజయవాడ సమీపంలో అమరావతి అవుటర్ రింగ్ రోడ్‌లో కలుస్తుంది. గుంటూరు అవతల అదే అవుటర్ రింగ్ రోడ్ నుంచి మళ్లీ మిగిలిన భాగం మొదలవుతుంది.

దీనిని చెన్నై వరకు నిర్మించకుండా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు మధ్య ప్రస్తుత కోల్‌కతా–చెన్నై హైవేలో కలపాలని భావిస్తున్నారు. అయితే చెన్నై వరకు ఈ కారిడార్‌ను నిర్మిస్తేనే పూర్తిస్థాయిలో ప్రయోజనం ఉంటుంది.

గ్రీన్‌ఫీల్డ్‌తో, యాక్సెస్ కంట్రోల్ హైవే నిర్మించాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

**రాష్ట్రానికి, అమరావతికి కీలకం..**

ఇప్పుడున్న కోల్‌కతా–చెన్నై హైవేలో వాహన రద్దీ విపరీతంగా పెరిగింది. అలాగే ఈహైవే పూర్తిస్థాయిలో ఆరు వరుసలుగా కూడా లేదు. కొన్నిచోట్ల నాలుగు వరుసలుగా ఉంది. వాహనాలు వేగంగా వెళ్లేందుకు అవకాశం ఉండటంలేదు. దీనికి సమాంతరంగా మరొక హైవే వస్తే.. వాహనదారులకు పెద్ద ఊరట లభిస్తుంది. ఈ హైవే కొత్త ప్రాంతాల మీదుగా వెళ్తుండటంతో అనుసంధానం ఏర్పడి, అవి అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. మరోవైపు రాజధాని అమరావతి చుట్టూ నిర్మిస్తున్న అవుటర్ రింగ్ రోడ్.. ఏడు హైవేల మీదుగా వెళ్తుంది. ఉత్తర భారతం, దక్షిణాది రాష్ట్రాలను అమరావతి/విజయవాడ అనుసంధానం చేస్తుంది. అలాగే అమరావతిలో అనేక కొత్త సంస్థలు ఏర్పాటవుతున్నాయి. మున్ముందు ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్ర రాజధానికి రాకపోకలు సాగించే వాహనాలు భారీగా పెరగనున్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుంటే.. కొత్త హైవే నిర్మాణం అటు రాష్ట్రానికి, ఇటు రాజధాని అమరావతికి ఎంతో కీలకం కానుంది. రాష్ట్రంలో కోల్‌కతా–చెన్నై హైవేకి ప్రత్యామ్నాయంగా మరో జాతీయ రహదారి ఉండాలనే డిమాండ్ చాలాకాలంగా ఉంది. ఇప్పుడు అది సాకారమయ్యే అవకాశం ఏర్పడింది.

**నెలరోజుల్లో స్పష్టత**

దిల్లీలోని మోర్త్ ఉన్నతాధికారులు హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించి ఎలైన్‌మెంట్ల తయారీని పరిశీలిస్తున్నారు. నెల రోజుల్లో వీటిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలతో సమావేశాలు నిర్వహించి, వారి సమ్మతి తీసుకున్న తర్వాత తుది ఎలైన్‌మెంట్‌ను ఖరారు చేయనున్నారు. అప్పుడు ఈ ప్రాజెక్టుకు ఎంత వ్యయం అవుతుంది? ఎంతమేరకు భూసేకరణ చేయాల్సి ఉంటుంది? తదితర వివరాలన్నింటిపై స్పష్టత వస్తుంది.

**మూలపేట-విశాఖపట్నం కారిడార్‌ను కొనసాగిస్తారా?**

శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్టు నుంచి విశాఖపట్నం వరకు 6/8 వరుసలతో గ్రీన్‌ఫీల్డ్ కోస్టల్ కారిడార్ నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. 165 కి.మీ. మేర ఉండే ఈ కారిడార్ కోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) డీపీఆర్ సిద్ధంచేస్తోంది. దీనికి రూ.8,300 కోట్ల వ్యయమవుతుందని ప్రాథమిక అంచనా కూడా వేశారు. మోర్త్ రూపొందించే హైస్పీడ్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌లో దీనిని భాగం చేయాలని భావించారు. ఇప్పుడు మోర్త్.. హైస్పీడ్ కారిడార్‌ను.. సముద్రతీరం వైపున కాకుండా, కోల్‌కతా–చెన్నై హైవేకి అటువైపు నుంచి వెళ్లేలా కసరత్తు చేస్తోంది. దీంతో మూలపేట–విశాఖపట్నం కోస్టల్ కారిడార్‌ను ఏం చేస్తారనేది తెలియాల్సి ఉంది.

# పరిశ్రమలతో రండి

-మొదటిపేజీ తరువాయి

అవకాశాలను, ప్రత్యేక ప్రయోజనాలను అందిపుచ్చుకోవాలని పిలుపిచ్చారు. మంగళవారం ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సులో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐతో కలిసి విశాఖలో నిర్వహించే పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు రావాలని పారిశ్రామికవేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం సాదరంగా ఆహ్వానించారు. 'సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి. సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం. ప్రధాని మోదీ వికసిత్ భారత్–2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర విజన్–2047కు రూపకల్పన చేశాం. రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే మా విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పనిచేస్తున్నాం. రాష్ట్రంలో పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్‌ను అభివృద్ధి చేస్తున్నాం. రేవులు, విమానాశ్రయాలు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేస్తున్నాం. విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పటి నినాదం. పీ4 ద్వారా అది సాధ్యమే' అని స్పష్టంచేశారు.

**15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా..**

'2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయడం ప్రారంభిస్తుంది. ఆ తర్వాతి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం' అని చంద్రబాబు తెలిపారు. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోందన్నారు. 'పునరుత్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే.. అందులో ఏపీలోనే 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. సులభతర వాణిజ్య విధానం అమలులో మా రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు చేపట్టాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో మా రాష్ట్రం కీలక భాగస్వామిగా ఉంటుంది' అని వివరించారు.

**సహజ పర్యాటక ప్రాంతాలు వనరులు**

తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నామని సీఎం చెప్పారు. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తామన్నారు. రైతులకు లబ్ధి కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోందని చెప్పారు. సహజ పర్యాటక ప్రాంతాలు తమ రాష్ట్రానికి ఉన్న అతిపెద్ద వనరుగా పేర్కొన్నారు.

**చంద్రబాబు.. అభివృద్ధికి చిరునామా**

**అధునాతన సాంకేతికతను నమ్ముతారు: గోయల్**

అంతకుముందు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. చంద్రబాబును ప్రజల జీవితాలను మార్చిన సంస్కరణల శిల్పిగా అభివర్ణించారు. దేశంలో అభివృద్ధికి ఆయన చిరునామా అని కొనియాడారు. ఏపీలో ఏడో సారి సీఐఐ సదస్సును నిర్వహించనుండడమే రాష్ట్రాభివృద్ధి పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. ఆయన అధునాతన సాంకేతికతను నమ్ముతారన్నారు. విశాఖ, ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కేంద్రాల్లో ప్లగ్–అండ్–ప్లే సౌకర్యాలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు.

**పెట్టుబడులతో రండి..**

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ప్రముఖ బహుళ జాతి కంపెనీ లొట్టే, కియ కార్ల పరిశ్రమ ప్రతినిధులతో మంగళవారం మంత్రులు నారాయణ, బీసీ జనార్దనరెడ్డి సమావేశమయ్యారు. 'రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణం నెలకొంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలవుతోంది. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉంది. అభివృద్ధి దిశగా నడుస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకుగాను ఈ ఏడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా సీఐఐ ఆధ్వర్యంలో 30వ భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తున్నాం. ఆ సదస్సునకు పెట్టుబడి ప్రతిపాదనలతో రండి' అని ఆయా సంస్థల ప్రతినిధులను మంత్రులు కోరారు.

# అది.. దేవర గట్టు

కర్నూలు

దసరా పేరు వినగానే... రాయలసీమ సహా సరిహద్దు కర్ణాటక జిల్లాల ప్రజలకు గుర్తుకొచ్చేది దేవరగట్టు కర్రల సమరం. కర్రలతో కొట్టుకుంటూ.. తలలు పగిలి రక్తం చిందించే ఆటవిక ఆచారం..! సమాజానికి తెలిసిన విషయం ఇది! ఆ ఆచారం లోతుల్లోకి వెళితే.. చాలా విశిష్టత ఉంది. ఎంతో నిష్ఠతో ఆధ్యాత్మికంగా జరుపుకొనే వేడుక. మానవాళిని పట్టి పీడిస్తున్న దుష్టశక్తులపై దైవశక్తులు సాధించిన విజయోత్సవ జైత్రయాత్ర. కర్నూలు జిల్లా దేవరగట్టు మాళ మల్లేశ్వరస్వామి క్షేత్రంలో ఏటా విజయ దశమి పర్వదినాన బన్నీ పేరిట ఉత్సవాలు నిర్వహిస్తారు. ఉత్సవాలు ముగిసే వరకు పక్షం రోజుల పాటు అంటే.. దసరా శరన్నవరాత్రులు ప్రారంభానికి ముందు అమావాస్య నుంచి పౌర్ణమి వరకు మూడు గ్రామాలు నెరణికి, నెరణికితండ, కొత్తపేట ప్రజలు మద్యం, మాంసాహారం, దాంపత్య జీవితానికి దూరం. కాలికి చెప్పులు కూడా లేకుండా కఠోరదీక్ష, నియమ నిష్ఠలతో జరుపుకొంటారు. కొండపైకి చేర్చిన ఉత్సవమూర్తులు తిరిగి గ్రామానికి చేరుకున్న తరువాతే నియమ నిష్ఠలను వీడి సాధారణ జీవితం ప్రారంభిస్తారు. ఈ విషయాలు చాలామందికి తెలియకపోవచ్చు. పూర్వీకుల నుంచి వచ్చిన ఈ ఆచారాన్ని శతాబ్దాలుగా కొనసాగిస్తున్నారు అంటే.. నమ్మలేని నిజం. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో కర్నూలు జిల్లా ఆలూరు పట్టణానికి 15 కి.మీ. దూరంలో హొళగుంద మండలం దేవరగట్టులో దాదాపు 800 అడుగుల ఎత్తయిన కొండపై వెలసిన మాళ మల్లేశ్వరస్వామి క్షేత్రం దసరా బన్నీ ఉత్సవాలకు సిద్ధమైంది. శనివారం ఉత్సవమూర్తులకు నెరణికి గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలు, విజయోత్సవాలతో దేవరగట్టు క్షేత్రానికి చేర్చారు.

**యుద్ధాన్ని తలపించేలా..**

అడవిలోకి వెళ్లడానికి ముందు.. ఉత్సవమూర్తులను



పల్లకీలో సింహాసన కట్ట వద్దకు చేర్చి మహా మంగళహారతి ఇస్తారు. దేవుడ్ని తమ వశం చేసుకోవడానికి ఎల్లార్తి, సులావాయి, విరుపాపురం, అరికేర, అరికేర తాండ, బిలేహాలు, ఆలూరు గ్రామాల భక్తులు ఓ వర్గంగా నెరణికి, నెరణికితండ, కొత్తపేట గ్రామస్థుల్ని అడ్డుకుంటారు. క్షణాల్లో వేలాది కర్రలు తలపైకి లేస్తాయి. కాళరాత్రి కాగడాల వెలుతురులో ఓ వర్గం వెనుకడుగు వేస్తే.. తరువాత మరో వర్గం వెనక్కి తగ్గుతుంది. ఇనుప తీగ చుట్టిన పట్టుడుకర్రలు తలలపై నాట్యమాడుతుంటాయి. డిర్ర్‌ర్ర్‌ర్.. గోపరాక్ (బహుపరాక్) అంటూ హొరాహొరీగా సాగించే బన్నీ జైత్రయాత్ర 45 నిమిషాలు కర్రల యుద్ధాన్ని తలపిస్తుంది. ఆచారం ప్రకారం ఇది ఒక ఆటే కానీ కర్రలతో కొట్టుకోరు. ఆలయ ప్రధాన అర్చకుడు గిరి మల్లయ్య మాట్లాడుతూ... సంప్రదాయ బద్ధంగా సాగే బన్నీ ఓ ఆటే కానీ కర్రల సమరం కాదని అన్నారు. వేలాది మంది కర్రలు చేతపట్టి ఒకచోట చేరినప్పుడు.. ఆ కర్రలు తలలకు తగిలి చిన్నచిన్న గాయాలు అవుతున్నాయే కానీ కొట్టుకోవడం వల్ల కాదని అంటున్నారు. కొందరు స్వార్థపరుల ఆగడాల వల్ల చెడ్డపేరు వస్తుందే కానీ ఇది ఆధ్యాత్మికంగా సాగించే బన్నీ ఉత్సవమని అన్నారు. 2017–18 మధ్యలో జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు దీనిపై ఫిర్యాదులు వెళ్లాయి. విచారించిన కమిషన్ ఇది సంప్రదాయబద్ధంగా కొనసాగిస్తున్న ఉత్సవమని తేల్చిందని ఆయా గ్రామాల భక్తులు అంటున్నారు.

**ఎనిమిది తరాలుగా మేమే అర్చకులం..**

చెడుపై మంచి సాధించిన విజయోత్సవమే బన్నీ జైత్రయాత్ర. త్రేతాయుగం నుంచి ఈ ఆచారం వస్తోంది. ఎనిమిది తరాలుగా మా కుటుంబీకులే అర్చకులుగా ఉంటూ కొనసాగిస్తున్నాం. వేలాది మంది కర్రలతో చేరినా ఎక్కడా కొట్టుకోరు. బన్నీ ఆడే క్రమంలో కర్రలు తగిలి చిన్నచిన్న గాయాలు అవుతున్నాయి.

**కర్రలు, కాగడాలు ఎందుకంటే..**


దసరా రోజున అర్ధరాత్రి 12:15 గంటల తరువాత మాళ మల్లేశ్వరులకు కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. కొండపై నుంచి దిగువన ఉన్న సింహాసన కట్ట వద్దకు స్వామివారి పల్లకీతో చేరుకుంటారు. బన్నీ (మొగలాయ్) ఆడుతారు. అక్కడి నుంచి దట్టమైన అడవిలో ఉన్న ముళ్ల బండ, పాదాల గట్టు, రక్షపడ, బన్నీకట్ట, వన్నె చెరువుకట్ట మీదుగా తెల్లవారు జామున బసవన్న గుడికి చేరుకుంటారు. ఆ క్షేత్రాలు చుట్టి రావాలంటే కారుచీకటిలో దాదాపు పది కిలోమీటర్లు స్వామివారి పల్లకీతో వెళ్లి రావాల్సి ఉంటుంది. పూర్వం క్రూరమృగాలు సంచరించేవి. ఆ క్రూరమృగాలు, అడవి జంతువుల నుంచి రక్షణ కోసం చేతిలో కర్రలు, వెలుతురు కోసం కాగడాలు తీసుకువెళ్లేవారు. ఇప్పటికీ ఆ ఆచారం కొనసాగిస్తున్నారు.

**21వ ఏట నుంచి బన్నీ ఆడాను**

నా వయసు 84 ఏళ్లు. మా తాతముత్తాల కాలం నుంచి దేవరగట్టు బన్నీ ఉత్సవంలో పాల్గొంటున్నాం. 850 ఏళ్లకు పైగా ఈ ఉత్సవం జరుగుతోందని మా పూర్వీకులు చెప్పేవారు. నా 21వ ఏట నుంచి కర్ర చేతపట్టి బన్నీ ఆడాను. వయసు మీద పడడంతో ఐదారేళ్లుగా బన్నీకి దూరంగా ఉంటున్నా. కర్ర పట్టుకొని కొండకు పోతాను.

## మందుగుండు సామగ్రి పేలి దంపతులు మృతి

అయినవిల్లి



అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మందుగుండు సామగ్రి పేలి దంపతులు ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళ్తే.. విలస గ్రామానికి చెందిన భార్యభర్తలు కంచర్ల శ్రీనివాస్ (55), ఆయన భార్య సీతామహాలక్ష్మి (50).. గత ఏడాది నిల్వ ఉంచిన మందుగుండు సామగ్రిని బయటకు తీస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. పేలుడు దాటికి ఇంటి గోడలు కూలి దంపతులపై పడ్డాయి. ఈ ప్రమాదంలో భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పి.గన్నవరం సీఐ భీమరాజు ఆధ్వర్యంలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. శిథిలాల కింద మృతదేహాలను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. పేలుడు సంభవించిన ఇంటిని కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పరిశీలించి, మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## పూర్వోదయ నిధులివ్వండి

-మొదటిపేజీ తరువాయి

దృష్టి పెట్టాల్సిందిగా కేంద్ర మంత్రిని ఆయన కోరారు. మంగళవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా నిర్మలను ఆమె కార్యాలయంలో చంద్రబాబు కలిసి, వినతిపత్రం ఇచ్చారు. "పూర్వోదయ పథకం కింద బిహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశాతోపాటు ఆంధ్రప్రదేశ్‌ను కూడా కేంద్రం ఎంపిక చేసింది. ఈ పథకం నిధులతో ఏపీలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందించాం. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్ర?థలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలుబీ కోస్తాంధ్రలో ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించాం" అని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకం నిధులను కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ పథకం రాష్ట్రంలో వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల ఆర్థిక పురోగతికి దోహదం చేస్తుందన్నారు. దీనికోసం అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ఆయన నివాసంలో చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి ఆయన వివరించారు. కాగా, చంద్రబాబు పర్యటనలో ఆయన వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు తెన్నేటి కృష్ణప్రసాద్, మాగుంట శ్రీనివాసులురెడ్డి, సానా సతీశ్, బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీభవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

**అమిత్‌షాతో చంద్రబాబు భేటీ**

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి అమిత్‌షాతో ఆయన నివాసంలో దాదాపు 45 నిమిషాలపాటు భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఇటీవలి రాజకీయ పరిమాణాలను ఆయన దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సానా సతీశ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి, తెన్నేటి కృష్ణప్రసాద్, మాజీ ఎంపీలు కనకమేడల, కంభంపాటి రామ్మోహన్‌రావు ఉన్నారు.

## ముగిసినా.. వానలే



-మొదటిపేజీ తరువాయి

వర్షపాతం నమోదయ్యే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. అక్టోబరులో ఉత్తరాంధ్ర, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే సీజన్‌లో నీటి వనరులు నిండటం, వ్యవసాయ పనులకు ప్రయోజనం చేకూరడంతో పాటు వరదల ముప్పు పొంచి ఉంటుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఐఎండీ జారీ చేసే ముందస్తు హెచ్చరికలను అనుసరించి అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**ముగిసినా.. వానలే**

మరోవైపు దేశంలో అక్టోబరు నెలలోనూ సాధారణం కన్నా 15 శాతం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశముందని ఐఎండీ తెలిపింది. తూర్పు ఈశాన్య, వాయవ్య భారతంలోని పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా అధికంగా ఉంటాయని వెల్లడించింది. ఇతర ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ఏడాది వర్షాకాలం మంగళవారంతో ముగిసిందని, వర్షపాతం సాధారణం కన్నా ఎనిమిది శాతం అధికంగా నమోదైందని తెలిపింది. జూన్ నుంచి సెప్టెంబరు వరకు సాధారణ వర్షపాతం 868.6 మిల్లీమీటర్లు కాగా, ఈ ఏడాది 937.2 మిల్లీమీటర్లుగా నమోదైంది. దక్షిణ భారత్‌లోని ఐదు వాతావరణ విభాగాలైన తమిళనాడు, కోస్తాంధ్ర, రాయలసీమ, కేరళ, దక్షిణ కర్ణాటకల్లో దీర్ఘకాల సగటు కన్నా 112 శాతం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశముందని ఐఎండీ అంచనా వేసింది.

**బంగాళాఖాతంలో మరో వాయు'గండం'**

గుజరాత్ పరిసరాల్లో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం బుధవారం లోగా అరేబియా సముద్రంలోకి ప్రవేశించనుందని, తర్వాత అది వాయుగుండంగా బలపడే అవకాశముందని పలు వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి. మరోవైపు మధ్య బంగాళాఖాతంలో మంగళవారం అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే సూచనలున్నాయని, శుక్రవారం నాటికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్యలో తీరం దాటొచ్చని ఐఎండీ పేర్కొంది. వీటి ప్రభావంతో గురువారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. బుధవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో, గురువారం అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వానలు పడొచ్చని తెలిపింది.



# డిసెంబరు 13న బ్రాహ్మణ యువతీయువకులకు మెగా జాబ్ మేళా..

**1000 మందికి ఉద్యోగ అవకాశాలు**

**జాబ్ మేళా పోస్టరు ఆవిష్కరించిన పుల్రేవు సూర్య వెంకటరావు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యం లో డిసెంబర్ 13వ తేదీన గుంటూరు హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మెగా జాబ్ మేళా జరుగుతుందని రాజమండ్రి నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పుల్రేవు సూర్య వెంకటరావు తెలిపారు.రాజమండ్రిలోని సమాఖ్య ప్రాంతీయ కార్యాలయంలో సంఘ నాయకుల సమక్షంలో పుల్రేవు సూర్య వెంకటరావు మెగా జాబ్ మేళా పోస్టరు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న యావన్మంది బ్రాహ్మణ యువతీ యువకులకు ఇది మంచి అవకాశమని,ఈ మెగా జాబు మేళాలో సుమారుగా 50 కంపెనీలు పాల్గొంటున్నాయని చెప్పారు.మెగా జాబ్ మేళా ద్వారా సుమారుగా 1000 మంది బ్రాహ్మణ నిరుద్యోగ




యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కృత నిశ్చయంతో ఉందన్నారు. బ్రోచర్లో ఉదాహరించిన క్యూఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు చేయవచ్చని,పూర్తిచేసిన దరఖాస్తులను నవంబరు 23వతేదీలోగా ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన వివరించారు.తద్వారా దరఖాస్తుదారులకు వచ్చిన అలాట్మెంట్ నెంబర్ను ప్రింటవుటుతోపాటు విద్యార్హతల జిరాక్స్ కాపీలు కూడా నాలుగు సెట్లు తీసుకొని డిసెంబర్ 13 న గుంటూరులో జరిగే జాబ్ మేళా సెంటరుకు రావాలని పుల్రేవు సూర్య వెంకటరావు కోరారు.ఈ కార్యక్రమం గురించి ఎవరికైనా సలహాలు సంప్రదింపులు అవసరమైతే రాజమహేంద్రవరంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యాలయం చిరునామా (పుల్రేవు సూర్య వెంకటరావు, డాన్స్ పార్క్ వెనుక, కోటిపల్లి బస్టాండ్, డోర్ నెంబర్ 6 - 17-1/2 ) లో సంప్రదించవచ్చు.లేదా 98482 06020 ఫోన్ నెంబరు వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చు. పుల్రేవు సూర్య వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా పోస్టరు విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కలగ ప్రభాకరం, రాష్ట్ర పురోహిత విభాగం ఉపాధ్యక్షులు భాగవతి నారాయణశాస్త్రి (బాబి),రాష్ట్ర అధికార ప్రతినిధి వాడ్రేవు వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన

- అక్టోబర్ 4 నుంచి 12 వరకు మానసిక ఆరోగ్య నవోత్సవాలు
- ఉదయం 8గంటల నుంచి 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు
- డా.హిప్నో పద్మా కమలాకర్ వెల్లడి

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** అక్టోబర్ 4 నుంచి 12 వరకు మానసిక ఆరోగ్యం అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పి పీ ఎ ఐ), లయన్స్ క్లబ్ 320ఎ నాయకులు తెలిపారు. బుధవారం డా.సాంబశివా రెడ్డి హాస్పిటల్లో పిపిఎఐ అధ్యక్షురాలుడా.హిప్నో పద్మా కమలాకర్, సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వీరభద్రం, ఆంధ్ర, తెలంగాణా అధ్యక్షులు సాగర్ల రఘు,డా.శ్రీనివాస్, ప్రోగ్రాం కన్వీనర్ డా. పి రమేష్ కుమార్, అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు ఈ.షాహిన, వుమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ సుపర్ వైజర్ కర్నాటక డా. స్పందన, సైబర్ సెక్యూరిటీ ప్రతీక్ ఆర్కే పోస్టర్ను ఆవిష్కరించారు. డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్లకుపైగా ప్రజలు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, ప్రతి ఏడుగురిలో ఒకరికి ఈ సమస్య ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) వెల్లడించిందని తెలిపారు. యువతలో ఆత్మహత్యలు ప్రధాన మరణ కారణమని పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా డా.హిప్నో కమలాకర్ మానసిక ఆరోగ్యం పై ఇరవై వేల ప్రోగ్రామ్స్ తో



అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.మానసిక ఆరోగ్యం బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరో మనల్ని గుర్తించి గజమాల వేయాలని, పక్క వారితో పోల్చుకోవడం తో మానసిక అనారోగ్యం పాలవుతున్నారన్నారు. మనసు మంచిదన్నారు . కానీ మాయమాటలు, కఠినమైన ప్రవర్తనలతో మనసును కలతపరుస్తున్నామని తెలిపారు.గాయపడిన మనసుకు ఓదార్పు అవసరమని అందుకే మానసిక ఆరోగ్యం పై అవగాహన ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా మహిళలు చిట్ చాట్..,మగవారు మనసు సున్నితం, విద్యార్థులు - ఆత్మహత్యలు పై అవగాహన ,చదువు - ఒత్తిడి పై అవగాహన ,ఆటలు -మానసిక ఆరోగ్యం,తల్లిదండ్రులు జన్మ భూమిపై -పిల్లలు విదేశాల్లో ,ఒంటరి వృద్ధులు - మానసిక ఆరోగ్యం, చెత్తతో మానసిక సమస్యలు,విద్యార్థులు - హాస్టల్స్ ,ఇంటి పని - ఆఫీస్ పని బ్యాలెన్స్ , సౌండ్ పొల్యూషన్ తో మానసిక సమస్యలు,మూఢ నమ్మకాలు,గర్భిణీ స్త్రీలు మానసిక ఆరోగ్యం ప్రభావం వంటి 12 అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడం, సమస్యలను గుర్తించడం, పరిష్కార మార్గాలను సూచించడం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.లయన్స్ క్లబ్ 320ఎ ఆధ్వర్యంలో 5వ తేదీన సినియర్ సిటిజన్స్ డే సందర్భంగా ఎవి కాలేజీ, హైదరాబాద్ లో ఉదయం 8గంటల నుంచి 5 గంటల వరకు ఆటలు, పాటలు, డ్యాన్స్ లు కార్యక్రమాలు, కొత్త వారిని కలవడం ఉన్నాయి..సినియర్స్ అందరూ వచ్చి ఎంజాయ్ చేయాలని తెలిపారు.

# దేవీచౌక్ నవరాత్రుల ఉత్సవాల్లో ఆదిత్య వాలంటీర్లు సేవలు..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ మహిళా డిగ్రీ యానిమేషన్ మరియు బిజినెస్ స్కూల్ కళాశాల లకు చెందిన ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఉదయం 6:30 నుండి ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తోట సుబ్బారావు కోరిక మేరకు సీనియర్ ఎన్ఎస్ఎస్ నాయకుడు చరణ్ మౌళి నాయకత్వంలో 30 మంది వాలంటీర్లు ఈరోజు మూల సందర్భంగా సరస్వతీదేవి జయంతి నాడు,ఆలయ ప్రాంగణంలో భక్తులకు, వృద్ధులకు పసిపిల్లలకు సహకరిస్తూ సేవలందించారు.తదుపరి దేవీ నవరాత్రుల ఉత్సవాలలో దేవిచౌక్ లో 40 మంది వాలంటీర్లు, సాయంత్రం నాలుగు గంటల నుండి 9 గంటల వరకు ఆలయ ఉత్సవ కమిటీ కి చెందిన బత్తుల రాజరాజేశ్వరరావు అభ్యర్థన మేరకు




భక్తులకు, చంటి బిడ్డలకు,వృద్ధులకు, తమ సహాయ సహకారాలతో సేవలు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి వి.ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ ఆదిత్య వాలంటీర్లకు సరస్వతీ దేవాలయం లోను, దేవి చౌక్ అమ్మవారి దేవాలయం లోనూ ప్రతి సంవత్సరం సేవలు చేసే భాగ్యం కలిగించినందుకు వారు ఇరువురికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బి రమాదేవి, పోలుకొండ సాయి, ఆకుల శిరీష, తమ సహాయ సహకారాలు అందజేశారు. ఆదిత్య వాలంటీర్లు సేవా,భక్తి తదితర విషయాల్లో ముందుంటున్నందుకు రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణి కుమార్, ఎస్. కె. ఎన్. రెహమాన్, డి. రామకృష్ణ, ఎం చంద్రశేఖర్ లు వాలంటీర్లకు వారిని సెలవులలో కూడా పంపినందుకు వారి తల్లిదండ్రులకు తమ అభినందనలు తెలియజేశారు.

# అక్టోబర్ 4,5 తేదీల్లో బ్రెజిల్ ప్రతినిధుల బృందం తూర్పు గోదావరిలో పర్యటన

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లాలో బ్రెజిల్ ప్రతినిధుల బృందం పర్యటన ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ ప్రాధాన్యతను తెచ్చి పెడుతుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు . బ్రెజిల్ సిఓపి %-%30 ఆతిథ్యం, భారత్దేశం లో జరుగుతున్న జీ20 అధ్యక్ష బాధ్యతల నేపథ్యంతో ఈ పర్యటన ప్రత్యేకంగా నిలవనుందని ఆమె పేర్కొన్నారు. బ్రెజిల్ నుండి వచ్చిన ఈ బృందానికి మిస్టర్ వివియన్ లిబోరియో డి అల్మెయిడా నాయకత్వం వహించగా, సాండ్రో స్కూజా డ సిల్వా ( యూనిసెఫ్ ), మిస్టర్ జాయిస్ అపరెసిడా లోప్స్ (యునిక్రబ్) ముఖ్య ప్రతినిధులుగా వ్యవసాయ విధానాలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేయనున్నారనీ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ పర్యటనలో 27 మంది సభ్యులు పాల్గొననున్నట్లు తెలియ చేశారు.

**మొదటి బృందం పర్యటన వివరాలు:**

అక్టోబర్ 4:పెరవలి మండలం, ముక్కామల గ్రామం
అక్టోబర్ 5: కొవ్వూరు మండలం కాపవరం, దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామాలు.

ఈ బృందానికి సమన్వయ అధికారులు జకీర్ మరియు మధు మోహన్, వీరితో పాటు ఇతర సాంకేతిక, కమ్యూనికేషన్ విభాగాల సిబ్బంది ఉంటారు.

**రెండవ బృందం పర్యటన వివరాలు:**

అక్టోబర్ 4: కొవ్వూరు మండలం కాపవరం
అక్టోబర్ 5: దేవరపల్లి మండలం కూరుకురు, పల్లంట్ల, యర్నగూడెం గ్రామాలు

ఈ బృందానికి సమన్వయ అధికారులు సుధాకర్ మరియు హుమాయూన్, అనుబంధ సాంకేతిక బృందం, కమ్యూనికేషన్ విభాగం అధికారులు కూడా తోడ్పడతారు.

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్ని విభాగాధికారులు పరస్పర సమన్వయం చేసుకుని ఈ పర్యటన విజయవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా బృందాలు 4,6 తేదీల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటించనున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.



## శ్రీదుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.

**శ్రీఘాకొల్లపు శివరామ సుబ్రహ్మణ్యం**

**కోటిపల్లి బస్టాండ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 39వ శరన్నవరాత్రుల మహోత్సవాలు**

**శ్రీవిజయదుర్గా అమ్మవారిని దర్శించుకున్న శివరామ బృందం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీశ్రీశ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయం 39వ దసరా మహోత్సవములు కోటిపల్లి బస్టాండ్ ఆటో యూనియన్ ఆలయ గౌరవ అధ్యక్షులు బట్లంకి నాగ ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక కోటిపల్లి బస్టాండ్ వద్ద శరన్నవరాత్రులు ఘనంగా



జరుగుతున్నాయని ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘకొల్లపు శివరామ సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శివరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బట్లంకి ప్రకాష్ నేతృత్వంలో ఈ ఉత్సవాలు సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు శరన్నవరాత్రులు అంగరంగ వైభవము గా నిర్వహిస్తున్నారని, అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరిస్తున్న విధానం చాలా గొప్ప విషయం అని ఆయన అన్నారు. శ్రీదుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుబ్రహ్మణ్యం కోరారు.కుంకుమ పూజ జరుపుకున్న భక్తులకి ఆలయం వారి తరువున వెండి నాణెం ను శివరామ సుబ్రహ్మణ్యం చేతులమీదుగా అందజేశారు.ఆయన వెంట వంకాయలు శ్రీనివాస్, బోట్ల సురేష్,ప్రభాత్,మాగాపు శ్రీనివాస్, తదితరులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయం తరపున శివరామ సుబ్రహ్మణ్యం బృందాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ గౌరవ అధ్యక్షులు బట్లంకి నాగ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతిరోజు కుంకుమ పూజలలో పాల్గొనే భక్తులకు ఉచిత కూపన్ ద్వారా లక్కీడ్రా నిర్వహించి మత్తయిదువులకు ఐదు గ్రాముల అమ్మవారి వెండి నాణెం బహుమతిగా ఇస్తున్నామని తెలిపారు. 22 నుంచి ప్రతిరోజు బాలత్రిపుర సుందరీ దేవి, గాయత్రీ దేవి, అన్నపూర్ణా దేవి ,కాత్యాయని దేవి, శ్రీ మహాలక్ష్మి దేవి ,శ్రీలలిత త్రిపుర సుందరి దేవి,మహా చండీ దేవి,సరస్వతి దేవి, దుర్గాదేవి, మహిషాసుర మర్దిని దేవి,రాజరాజేశ్వరి దేవి అలంకారం చేస్తున్నట్లు తెలిపారు. యాగ బ్రాహ్మ ఈమని సంతోష్,భైరవ బొట్ల సూర్య వెంకట సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ప్రతిరోజు చండీ హోమం, జరుగుతున్నాయని తెలిపారు. అక్టోబర్ 10 శుక్రవారం మహా అన్న సమారాధన జరుగుతుందని తెలిపారు. కోటిపల్లి బస్టాండ్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలు జయించి టీచరైన రాంబాబుకు స్టాలిన్ సత్కారం..

**- వెండి పెన్ను బహుకరణ**


**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** కష్టాలను,కటిక పేదరికాన్ని జయించి ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు సాధించి రాష్ట్ర వ్యాప్తంగా ఎందరికో ఆదర్శంగా నిలిచిన మండపేట మండలం ఏడిదకు బొమ్మాళి రాంబాబు ను కడియం మండలం జేగురుపాడు సర్పంచ్, మండల వైకాపా అధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది యాదల సతీష్ చంద్ర స్టాలిన్ సత్కరించారు. బియ్యం కొట్లో పని చేస్తూ ఈ విజయం సాధించి సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రాంబాబు ఇంటికి మంగళవారం వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు.ఈ విజయానికి జ్ఞాపకంగా వెండి పెన్నును బహుకరించారు.ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ నేటి యువతకు ఎంతో స్ఫూర్తిగా రాంబాబు నిలిచారన్నారు. కష్టపడి చదువుతూ, నిరుత్సాహాన్ని దూరం పెడితే విజయం సాధించవచ్చని ఇటువంటి వారిని చూసి నేర్చు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టాలిన్ తో పాటు జనవిజ్ఞాన వేదిక జిల్లాకార్యదర్శి గంటి స్వామి ప్రసాద్, ఫిషర్మెన్ సొసైటీ ప్రెసిడెంట్ సాకా కిరణ్ కుమార్,బల్ల అన్నవరం,ఏడిదకు చెందిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి వాసిరెడ్డి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## సుంకవల్లి కి అక్షరశిల్పి అవార్డు ప్రధానం..

**- విశ్వజనని ఫౌండేషన్ వారు మరో అవార్డు**

**దేవరపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజుకు నరసరావు పేటకు చెందిన విశ్వజనని ఫౌండేషన్ వారు మరో అవార్డును ప్రధానం చేసారు.అక్షరాలను ఆయుధంగా చేసుకుని తన రచనల ద్వారా,ప్రసంగాల ద్వారా యువతకు, భావితరాలకు వివిధ అంశాలపై అవగాహన కలిగిస్తూ, స్ఫూర్తిదాయకం గా నిలిచి,విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి,అనేక ప్రతిభా పాటవ పరీక్షలను నిర్వహించడమే కాకుండా తన రచనా వ్యాసంగాల ద్వారా,కవితల ద్వారా ఎంతగానో ఆకట్టుకున్న సుంకవల్లి సత్తిరాజుకు అక్షరశిల్పి అవార్డు ప్రధానం చేయబోవడం సముచితమైన నిర్ణయంగా భావిస్తున్నామని సదరు ఫౌండేషన్ నిర్వాహకులు బి.బ్రహ్మానందం పేర్కొన్నారు.ఉప్పొంగే కడలి తరంగంలా ఎగసి పడే ప్రసంగ పఠిమతో, పదునైన అక్షరాలతో రచనలు చేస్తూ పలువురి ప్రశంసలందుకున్న సుంకవల్లి సత్తిరాజు తన 15 వ ఏట నుండే వినూత్నమైన తెలుగు భాషా శైలితో నేటికీ ప్రతిఫలాపేక్ష లేకుండా అదే పంథాలో కొనసాగడం విశేషం. ప్రకృతిని ఆరాధిస్తూ,సహజ సిద్ధమైన జీవన విధానం అలవరచుకుని, నీతి,నిజాయితీ,విలువలతో వ్యక్తిత్వ నిర్మాణం చేసుకుని, ఆదర్శప్రా యంగా జీవిస్తూ, మృదు స్వభావిగా పేరొందిన సుంకవల్లి సత్తిరాజు కు “అక్షర శిల్పి” అవార్డు దక్కడం హర్షించదగ్గ విషయమని పలువురు ప్రశంసించారు. నవంబరు 1వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని హైదరాబాద్ నగరంలో పూర్వపు పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం లోని ఎన్టీఆర్ కళాప్రాంగణంలో ఈ అవార్డును సుంకవల్లి సత్తిరాజుకు ప్రధానం చేయబోతున్నారు.



# ఎడిటర్ వాయిస్

## రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంను ప్రతి సంవత్సరం అక్టోబరు 1 న జరుపు కుంటారు. 1975లో స్వరూప కృష్ణన్, డాక్టర్ జె.జి జోలీల చొరవతో ఈ ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి %–ఛా, దీ,ఛాదీ, ూ% అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని "ప్లాస్మా" అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని "గ్రహీత" అని, ఇచ్చే వ్యక్తిని "దాత" అని అంటారు. ఒ గ్రూప్ రక్తం కలిగిన వారిని "విశ్వదాత" అని, ఎబి . గ్రూపుల రక్తం కలిగినవారిని "విశ్వ గ్రహీత" అని అంటారు. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3–4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైన వారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవ డానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది. ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసర మవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే.మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# శాపంగా మారుతున్న వృద్ధాప్యం!



బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పనిసరిగా సంభవించే జీవన రేఖలు. 'ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత ఉంది. పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడే పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట.మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యము లేదా ముసలితనము మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరము రోగనిరోధక శక్తిని క్రమక్రమముగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యముగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడివయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి తప్పక వస్తుంది. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికీ ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపు కుంటున్నారు. 1990లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ప్రతి ఏటా అక్టోబర్ 1ని అంతర్జాతీయ వృద్ధాప్య దినంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీనినే అంతర్జాతీయ వయోవృద్ధుల దినంగా కూడా పిలుస్తున్నారు. ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదుమందిలో ఒకరు 60 ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపు తున్నాయి. తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్ళకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాలు అమలుకు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ కావడంతో– వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతివారూ తెలుసు కోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటు లోకి రావడంతో ఆయుర్ధాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధిక మవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 60 ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షల మంది ఉన్నారు. 80 ఏళ్లకు పైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండి పోతాయట! అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమ పూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప– ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాల లోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందను కుంటున్నారు. రేపు తమదీ ఇదే బతుకని వారు మరచి పోతున్నారు. సంతానం ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పిల్లలు కళ్లముందున్నప్పటికీ కొందరు వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. ఆవేదనతో మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సంపాదన అనే వ్యామోహంలో పడి కొందరు యువకులు తల్లిదండ్రుల ప్రేమను పోగొట్టు కుంటున్నారు. మరికొంత మంది బంధాలను దూరం చేసు కుంటున్నారు. జాతీయ స్థాయిలో వృద్ధుల స్థితిగతులపై 'హెల్పేజ్ ఇండియా' వెలువరించిన నివేదికలో అనేక ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. సొంత కుటుంబ సభ్యులనుంచే నిరాదరణ ఎదురవుతోందంటూ 56 శాతం వృద్ధులు స్పందించారు. కుమారుల్లో 57 శాతం, కోడళ్లలో 38 శాతం పెద్దవారిని ఆదరించడం లేదట. తమ హక్కుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై వృద్ధుల్లో కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, కుటుంబ గౌరవం మంట గలుస్తుందన్న భయంతో పోలీసులను ఆశ్రయించటం లేదన్నది 52 శాతం వృద్ధుల స్పందన. వృద్ధులపై వేధింపుల నిరోధానికి కేంద్రం ఒక చట్టం చేసింది. 'తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ నిర్వహణ చట్టం'గా వ్యవహరించే దీని గురించి చాలామంది వృద్ధులకు తెలియదు. గ్రామీణ వృద్ధుల్లో 45 శాతం మంది దీర్ఘకాల అనారోగ్యాలతో బాధపడుతున్నారని జాతీయ నమూనా సర్వే తెలిపింది. ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరువిప్పని వృద్ధులు ఢిల్లీలో 92 శాతం వరకు ఉంటారని హెల్ప్ ఏజ్ ఇండియా అధ్యయనం తెలిపింది. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటుకావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపడానికి అవసరమైన చేయూత అందచేయడం కుటుంబ సభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్నవారితో ప్రతిరోజూ కాసేపైనా గడపాలి. వారి అనుభవాల్ని తెలుసుకోవాలి. ఈరోజు మనం వృద్ధులకు ప్రేమను పంచితే– రేపు మన వృద్ధాప్యంలో మనం కూడా ప్రేమను పొంద గలుగుతాం అని యువత గుర్తించాలి. వృద్ధులను మన జాతి సంపదగా గుర్తించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతున్నందున వయోధికులకు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చినపుడే వృద్ధులకు గౌరవం పెరుగుతుంది. అన్నింటికన్నా కుటుంబ సభ్యుల ఆదరణే వారికి కొండంత అండ అన్న సంగతిని విస్మరించరాదు.

# శరన్నవరాత్రుల ప్రాశస్త్యం



ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ నవమి వరకూ దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. నవరాత్రులలో చివరి రోజు.. అంటే ఆశ్వయుజ శుక్లపక్ష నవమిని "మహర్నవమి" అంటారు. "దుర్గాష్టమి", "విజయదశమి" లాగే "మహర్న వమి" కూడా అమ్మవారికి విశేషమైన రోజు. మహర్నవమి నాడు అమ్మవారిని "అపరాజిత"గా పూజిస్తారు. మహిషాసు రమర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు.శరన్నవరాత్రులలో అత్యంత ప్రధానమైనది మహా నవమి. చివరి మూడు రోజులైనా అమ్మవారిని పూజించాలని దేవీ భాగవతంలో పేర్కొన బడింది. జగజ్జనని ఆరాధన తొమ్మిది రోజులు చేయడం శ్రేష్టం కాగా, చేయలేని వారు సప్తమి నుండి మూడు రోజులు త్రిరాత్ర వ్రతమని పూజలు చేస్తారు. అది కూడా కుదరని పక్షంలో మహా నవమి రోజైనా తప్పక అమ్మవారిని పూజించాలి. దసరా పూజలకు ఇదే ప్రధానం. విజయ దశమి పూజ అనేది పున: పూజ, ఉద్వాసన మాత్రమే అని నిర్ణయ సింధువులో స్పష్టంగా తెలియ జేయబడినది. కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్ మొదలైన ప్రదేశాల్లో మహర్నవమి రోజున "కన్యా పూజ" నిర్వహిస్తారు. నవరాత్రులను పురస్కరించుకుని తొమ్మిదిమంది కన్యా రూపాలు సంకేత పూర్వకంగా ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆ శక్తి స్వరూపాలను ఆరాధిస్తారు. అమ్మవారికి అభిషేకం చేసి ముఖాన కుంకుమ దిద్ది, కొత్త బట్టలు సమర్పిస్తారు. ఇంకొన్ని ప్రాంతాల్లో మహర్నవమి నాడు సువాసిని పూజ, దంపతి పూజ జరుపు కుంటారు.ఇతర రాష్ట్రాల్లో దుర్గాష్టమి రోజున ఆయుధ పూజ చేయగా కేరళ రాష్ట్రంలో మాత్రం మహర్నవమి నాడు ఆయుధ పూజ చేసే సంప్రదాయం కొనసాగుతోంది. క్షత్రియులు, కార్మికులు, వాహనదారులు, కులవృత్తులవారు ఆయుధపూజను నిర్వహిస్తారు. నవరాత్రులు ముఖ్యంగా మహర్నవమి సందర్భంగా మైసూరు మహారాజా ప్యాలెస్ ను మహాద్భుతంగా అలంకరిస్తారు. అమ్మవారి దేవాలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ మహర్న వమి రోజున దేవీ ఆలయాలు భక్తులరద్దీతో కిక్కిరిసి ఉంటా యి. విజయవాడ, కలకత్త, ఉజ్జయిని తదితర ప్రాంతాల్లో ఉన్న కనకదుర్గ ఆలయాలకు దేశం నలుమూలల నుండీ లక్షలాది మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. సింహ వాహనారూఢై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకు శం, త్రిశూలం మొదలైన ఆయుధాలను ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదని విశ్వాసం. అన్ని అవతారాలలోనూ ఆది పరాశక్తి దుష్ట రాక్షసులను సంహరిం చింది ఆశ్వయుజ శుద్ధ నవమి నాడే. భగీరథుడు గంగను భువి నుంచి దివికి తెచ్చింది కూడా ఈనాడే. ఈ రోజు మరొక విశేషం ఆయుధ పూజ. దుర్గాష్టమి, విజయదశమి లాగే 'మహర్నవమి' కూడా అమ్మవారికి విశేషమైన రోజు మహిషాసుర మర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు. అమ్మ దుర్గాదేవి అనేకావతారాల్లో అపరాజితాదేవి దుర్మార్గులను ఓడించి సన్మార్గులకు సుఖజీవనాన్ని అందించే అవతారం అపరాజిత – అంటే ఏవరి చేతా ఓడించబడనిది అని అర్థం. సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే... అంటూ అమ్మలగన్న అమ్మ మూల పుటమ్మ ను ఆరాధించిన వారికి, మహర్నమి నాడు అమ్మను స్తుతించినవారికి సకల వ్యాధుల బారినుండి కాపాడి సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తుంది, అపమృత్యువును పోగొడుతుంది, పరిపుష్టికరమైన ఆహారాన్నిస్తుంది, సకలసంపదల నిస్తుంది.



# గుర్రం జాషువా కవీశ్వరుడు







**జాతి గర్వించదగ్గ కవి కోకిల గుర్రం**

**బిజెపి ఆధ్వర్యన జరిగిన జయంతి సభలో కవిపండితులు నీరాజనం**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** సమాజంలోని అసమానత లను ఎదుర్కొంటూ, అద్భుతమైన పద్య రచనలు చేసిన గుర్రం జాషువా జాతి గర్వించ దగిన గొప్ప కవి అని పలువురు నివాళుల ర్పించారు.రాజమండ్రి కోటిలింగాల పేటలో నివసించడమే కాకుండా టీచర్ గా పనిచేశారని, పేర్కొన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, భారత ప్రభుత్వ పద్మభూషణ్ పురస్కారం, ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ అందుకున్న జాషువా రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా నియమితులై సేవలు అందించారని పేర్కొన్నారు. రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు జిల్లా బిజెపి ఆధ్వర్యన స్థానిక జె ఎన్ రోడ్డులోని జె.కె గార్డెన్స్ లో ఆదివారం సాయంత్రం 'సమరసతా స్వరం, జాతీయతా గళం, మానవతా స్వరం' పేరిట కవికోకిల గుర్రం జాషువా 130వ జయంతి సభ నిర్వహించారు.జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ సాంప్రదాయ గాయని బాలాంత్రపు సుచిత్రామూర్తి వ్యాఖ్యాతగ వ్యవహరించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మహామహెూ పాధ్యాయ దోర్బల ప్రభాకర శర్మ, నన్నయ విశ్వవిద్యాలయ తెలుగు ప్రొఫెసర్ డా తలారి వాసు, శతావధాని తాతా సందీప్ శర్మ, డా గూటం స్వామి,పెనుమాక రత్నాకర్,ఎం ఆర్ వి సత్యనారాయణమూర్తి వక్తలుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా దోర్బల ప్రభాకర శర్మ మాట్లాడుతూ కవులంటే ఋషులని, కవులకులం కవిత్వమేనని అన్నారు. రామాయణం చదివితే వాల్మీకిని, భారతం చదివితే వ్యాస మహర్షిని మళ్ళీ పుట్టించుకున్నట్లే లెక్క అన్నారు.జాషువా పుట్టిన తేదీని తెలుగు సంవత్సర లెక్కల ప్రకారం చూస్తే, మన్మధ నామ సంవత్సరం విజయదశమి నాడు జన్మించాడని, అపరాజిత అయ్యాడని ఆయన అభివర్ణించారు. అలాగే మరణ తేదీని బట్టి చూస్తే శ్రావణ మాసం ద్వితీయ తిథి నాడు స్వర్గానికేగి శాశ్వత కీర్తి పొందాడని పేర్కొన్నారు. గుర్రం జాషువా కవీశ్వరుడని కొనియాడారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న డా బి ఆర్ అంబేద్కర్ అలాగే గుర్రం జాషువాల గొప్పతనాన్ని గుర్తించి వారిని స్వీకరించిన ఘనత భరత జాతికే ఉందని అన్నారు. దేశంలో అనాదిగా చిన్న చిన్న ఇబ్బందులు, పొరపొచ్చాలు ఉన్నప్పటికీ అద్భుతాలు సృష్టించిన మహనీయులను గుర్తించి స్వీకరించిన విషయాన్ని మరిచిపోరాదన్నారు. డా అంబేద్కర్ చేత రాజ్యాంగ రచన చేయించినా గుర్రం జాషువాను తిరుపతిలో పండితులు ఊరేగించి, చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి చేతులమీదుగా గండపెండేరం సత్కారం చేయించినా అది భారతజాతి గొప్పతనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. తలారి వాసు మాట్లాడుతూ పద్య రచనకు నిలువెత్తు నిదర్శనం జాషువా అని, పద్యం ఆయన మాతృభాష అని కీర్తించారు. పేదల కష్టాలు, కన్నీళ్లు కళ్లద్దాలుగా భావించి, కులం, పేదరికంలో నిత్యం కవిత్వం చెప్పిన మహనీయుడు గుర్రం జాషువా అన్నారు. కల్సి పనిచేయాలని, కల్సి భోజనం చేయాలనే ఏకతా భావాన్ని మనలో వచ్చిందంటే అందుకు జాషువా రాసిన గబ్బిలం రచన కారణమని ఆయన విశ్లేషించారు. అస్పృశ్యత నడుమ జీవనం సాగించి పండితుల చేత సత్కారం పొందిన కవి కోకిల జాషువా అన్నారు. చమత్కారంగా విమర్శలను తిప్పికొట్టడమే కాదు, తన రచనల్లో వాటిని జొప్పించారని ఆయన సోదాహరణంగా పేర్కొన్నారు. శ్మశానం ఎదురుగ జీవించి శ్మశానం మీద పద్యాలూ రాసారని అన్నారు. ఈయన రాసిన పద్యాలను హరిశ్చంద్ర కాటి సీనులో పెట్టారని గుర్తుచేశారు. తాతా సందీప్ శర్మ మాట్లాడుతూ కష్టతరమైన అంశాలను గుర్రం జాషువా సరళయుతంగా, వినసొంపుగా చెబుతూ తన కాలాన్ని ఖడ్గంగా చేసుకుని రచనలు చేసారని పేర్కొన్నారు. భరతమాతను ప్రస్తావిస్తూ కవిత్వం చెప్పిన మహనీయుడన్నారు. సుభాష్ చంద్రబోసును నేతాజీ గ కీర్తిస్తుంటామని అయితే జాషువా తన రచనలో బోసుబాబుగా ప్రస్తావించి మంచి పదప్రయోగం చేసారని అన్నారు. పదప్రయోగం చేయడంలో జాషువా దిట్ట అన్నారు. అద్భుత భావజాలంతో కవిత్వం చిలకరించి జాషువా తన గబ్బిలం రచనలో తంజావూరు నుంచి బయలుదేరి గబ్బిలం ప్రయాణ క్రమంలో రాజమండ్రి చేరడం కూడా ఉందని, ఆయన పేర్కొంటూ ఆ సమయంలో రాసిన పద్యాలను ప్రస్తావించారు . గూటం స్వామి మాట్లాడుతూ 40కావ్యాలు, 200పైగా కవితా ఖండికలు రాసిన జాషువా గొప్ప ఆదర్శ కవి అన్నారు. ఆనతి సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న జాషువా తనకు తానుగా విశ్వనరుడిగా అభివర్ణించుకున్నారని అన్నారు. రత్నాకర్ మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న జాషువా తన జీవితం వడగాల్పు, నా కవిత్వం వెన్నెల అని చెప్పుకున్నారని పేర్కొన్నారు. చమత్కార పదప్రయోగంలో జాషువా దిట్ట అన్నారు. పలివెల వీర్రాజు జాషువా పై పద్యాలూ , భారతమాతపై గీతం ఆలపించారు. జాషువా రాసిన 'మగడు కొట్టిన రోదించి' అనే పద్యాన్ని పూర్వపు మేజిస్ట్రేట్ వెంపాటి విశ్వనాథం చదివి వినిపించారు. అలాగే పిచ్చుక రాంబాబు కూడా పద్యం చదివి వినిపించారు. కవిపండితులను ఘనంగా సత్కరించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, కార్యదర్శి బొమ్ముల దత్తు, లక్ష్మి ప్రసన్న, రేలంగి శ్రీదేవి, నిశిత రాజన్, కార్యక్రమ కన్వీనర్ , ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి వేదికపై ఉన్నారు.తొలుత సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.పలువురు కవులు,బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## అయినవిల్లి మండలం విలస గ్రామంలో బాణాసంచా పేలుడు

**భార్య భర్తలు ఇద్దరూ మృతి**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** పి.గన్నవరం ఏసి, అయినవిల్లి మండలం, విలస గ్రామం సెప్టెంబర్ 30 మంగళవారం సాయంత్రం 5.30 సమయంలో అయినవిల్లి మండలం విలస గ్రామానికి చెందిన 1) కంచర్ల శ్రీనివాసరావు తండ్రి వెంకట్రావు ,వయసు/55/ వారి భార్య కంచర్ల సీత భర్త శ్రీనివాసరావు/వయసు/50/ వీరు గత సంవత్సరం ఆర్ డి ఓ వద్ద దీపావళి టెంపరరీ లైసెన్స్ తీసుకోవడం జరిగింది. వీరు దీపావళి పండుగ సందర్భంగా ఫైర్ క్రాకరు అమ్మి మిగిలిన వాటిని ఇంట్లో ఉంచడం జరిగింది. దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో మంగళవారం భార్యాభర్తలిద్దరూ,గత సంవత్సరంలో మిగిలిపోయిన దీపావళి మందు గుండు సామాగ్రి వంటగది పైన నుంచి దింపుతుండుగ ప్రమాదవశాస్తూ ఫైర్ అయ్యి అంతట భారీ శబ్దానికి ఇల్లు కూలిపోయి భార్యాభర్తలు చనిపోయారు . ప్రజలు అందరికి పోలీసు శాఖ తరుపున విజ్ఞప్తి గత సంవత్సరం మిగిలిన ఉన్న ఫైర్ క్రాకర్స్ ను లైసెన్సు కలిగి ఉన్న గౌడాన్స్ వద్ద భద్రపరుచూకోవాలి. లైసెన్సు లేకుండా మిగిలి ఉన్న ఫైర్ క్రాకర్స్ కలిగి ఉండడం వలన ప్రజల ప్రాణాలకు ప్రమాదం. లైసెన్సు లేకుండా ఫైర్ క్రాకర్స్ తయారు చేయడం, కలిగి ఉండటం నేరం అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేయటమైనది .

## 331 మంది లబ్ధిదారులు కు 2 కోట్ల 73 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించాం

**ఎం ఎల్ ఎ అయితాబత్తుల ఆనందరావు**



నిత్యం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి, పేదల పెన్నిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే అమలాపురం నియోజకవర్గంలో 331 మంది లబ్దిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2 కోట్ల 73 లక్షలు రూపాయలు ఎమ్మెల్యే ఆనందరావు చేతుల మీదుగా అందించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఆనందరావు లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళ రాక్షస పాలనలో రాష్ట్రంలో అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, అటువంటి రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టే ప్రయత్నంలో చంద్రబాబు నాయుడు వున్నారన్నారు. సంపద సృష్టించే ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఎమ్మెల్యే ఆనందరావు చెప్పారు.

# జీఎస్టీ 2.0 తగ్గింపు సేవలు ప్రజలకు చేరాలి

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు**



**విశ్వం వాయిస్ న్యూస్ కొత్తపేట** దసరా కానుకగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన జీఎస్టీ తగ్గింపు, స్లాబుల కుదింపు, పలు వస్తువులపై జీఎస్టీ రద్దు తదితర అంశాలకు సంబంధించిన ప్రయోజనాలు ప్రజలకు అందాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం కొత్తపేట లోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ను ఆయన సందర్శించారు. నూతన జీఎస్టీ స్లాబుల అమలు తరువాత అందుబాటులోకి వచ్చిన ధరలను పరిశీలించారు. తగ్గిన ధరలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న జీఎస్టీ ఐదు స్లాబుల విధానం నుంచి రెండు స్లాబుల విధానానికి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం 5%,18% స్లాబులు మాత్రమే అమల్లో ఉన్నాయన్నారు. 5 శాతం టాక్స్ ఉన్న ఉత్పత్తుల మీద 0 శాతానికి, 18 శాతం టాక్స్ ఉన్న ఉత్పత్తుల మీద 5 శాతానికి పన్ను తగ్గించడంతో నూటికి 99% పేద, మధ్యతరగతి వర్గాలు వినియోగించే నిత్యావసర వస్తువులు ధరలు తగ్గాయని ఆయన అన్నారు. ప్రధానంగా నిత్యవసర వస్తువులు, కిరాణా, స్టేషనరీ, పాల ఉత్పత్తులు మరీ ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు తగ్గాయని తెలియజేశారు. జీఎస్టీ తగ్గుదలతో సెలూన్, జిమ్ వంటి సేవా రంగాల ధరలు సైతం సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. వ్యవసాయ రంగానికి చెందిన పరికరాల ధరలు తగ్గాయని దీనితో రైతులకు లబ్ధి జరగనుందన్నారు. టీవీలు,ఫ్రిజ్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల ధరలు తగ్గాయని, సిమెంటుపై 28 శాతం ఉన్న టాక్స్ ను 18 శాతానికి తగ్గించడంతో పది శాతం పన్ను వినియోగదారులకు ఆదా అవుతుందన్నారు. నిర్మాణ రంగానికి చెందిన వస్తువులు ధరలు తగ్గడంతో ఆ రంగం మరింత పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ తగ్గుదలతో రాష్ట్రంపై 8వేల కోట్ల ఆర్థిక భారం పడనుందని అయితే ఆ ఎనిమిది వేల కోట్లు ప్రజలకు లబ్ధి జరగనుందని తెలిపారు. అత్యవసర మందులపై టాక్స్ ఎత్తివేయడంతో ప్రజలకు లబ్ధి జరుగుతుందన్నారు. జీవిత, ఆరోగ్య బీమాకు టాక్స్ రద్దు చేయడంతో ఆ మేరకు వినియోగదారులకు బీమా సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని వ్యాఖ్యానించారు. జీఎస్టీ స్లాబుల కుదింపు వల్ల రూ.500 దొరికే కొన్ని వస్తువులు రూ.300 నుంచి రూ. 350 వరకు లభించడం గమనించామన్నారు.జీఎస్టీ స్లాబుల కుదింపు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫలితాలు సామాన్యులకు అందాలనే తలంపుతో అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సభలు సమావేశాలు, క్యాంపెయినింగ్ లతో ప్రజలను చైతన్యవంతం చేయడానికి కృషి చేస్తుందన్నారు. వ్యాపార, వాణిజ్య వర్గాలు సైతం ఇందుకు సహకరించాలని కోరారు. ఎమ్మార్పీ రేట్ల మీద ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు వ్యాపార వర్గాలు జీఎస్టీ పర్సంటేజ్ తగ్గించి అమ్మకాలు జరపకపోయినా, తగ్గిన జీఎస్టీ వినియోగదారులకు అందకుండా చేసినా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వ్యాపార వర్గాలకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రజలకు లబ్ధి జరగాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్న అంశాన్ని వ్యాపార వర్గాలు సైతం అర్థం చేసుకోవాలన్నారు. జీఎస్టీ తగ్గుదలతో అమ్మకాలు పెరుగుతాయని తద్వారా వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందని, వ్యాపార వర్గాల వారు ఇప్పటివరకు 10 వస్తువులమైన వారు 20 వస్తువులు అమ్మడం ద్వారా వ్యాపారాభివృద్ధి జరిగి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జీఎస్టీ తగ్గుదలను ప్రజలకు అందకుండా సొంత లాభానికి వాడుకుంటే శిక్షార్హులు అవుతారని ఆయన వ్యాఖ్యానించారు.నంబూరి రెడ్డియ్య,కంఠంశెట్టి శ్రీను,బూసి జయలక్ష్మి భాస్కరరావు,పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి,తమ్మన సాయిప్రసాద్ ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపింది

**మొదటి ప్రయత్నంలోనే డిఎస్సీ ద్వారా ఉద్యోగం సాధించిన బక్కి అరుణ**

**అరుణ కు ఎమ్మెల్యే వేగుళ్ళ అభినందనలు**

**శాసనసభ్యుల చేతుల మీదిగా డీఎస్సీ నియామక పత్రం అందజేత.**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఎన్నికల హామీలను నెరవేరుస్తూ, ఇచ్చిన మాట నిలబెట్టుకుని, కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపిందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొద్ది రోజుల లోనే మెగా డీఎస్సీ ని విజయవంతంగా పూర్తి చేసి, నియామక పత్రాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. రాయవరం మండలం, చెల్లూరు గ్రామానికి చెందిన బక్కి అరుణ మొదటి ప్రయత్నంలోనే డీఎస్సీ లో ఉత్తీర్ణత సాధించి, ఉపాధ్యాయురాలుగా ఎంపికైన సందర్భంగా, మంగళవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే అరుణ కు డీఎస్సీ నియామక పత్రాన్ని అరుణ కు అందజేసి. అనంతరం ఆమెను ఎమ్మెల్యే అభినందించారు. మెగా డీఎస్సీ ని అమలు చెయ్యటం ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లూరు మాజీ సర్పంచ్ మోరంపూడి రాజ్ కుమార్, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం సబ్ డివిజన్‌లో సెక్షన్ 30 అమలు.

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**




అమలాపురం సబ్ డివిజన్ పరిధిలో అక్టోబర్ 1 నుంచి 31 వరకు పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలులోకి వస్తుందని డీఎస్పీ టి.ఎస్.ఆర్.కే. ప్రసాద్ తెలిపారు. ఈ ఆంక్షలు అమలాపురం టౌన్, అల్లవరం, అమలాపురం రూరల్, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన పోలీస్ స్టేషన్ల పరిధిలో అమలులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు. ఇలాంటి కార్యక్రమాలకు అమలాపురం సబ్ డివిజన్ ఎస్డీపీఓ వద్ద ముందుగానే అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న ఈ చర్యలకు ప్రజలందరూ ఎప్పటిలాగే సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## విజయవాడ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న లీలాకృష్ణ ...



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.తొమ్మిదోవ రోజు మంగళవారం దుర్గాష్టమి పర్వదినాన అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ కనకదుర్గమ్మ వారిని దర్శించుకోవడం తన భాగ్యంగా భావిస్తున్నానని అన్నారు.అద్భుతంగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులకు విజయవాడ ఉత్సవ్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆయన తన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇకపై దసరా ఉత్సవాలు అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా జరుగుతున్న ఈ వేడుకలు రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయని తెలియజేశారు. కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని అమ్మవారికి ఆయన పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.

# పరారిలో ఉన్న నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

**శాంతి భద్రతలను అదుపులో ఉంచుతూ చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు**

**ప్రత్యేకంగా సందర్శించి, అభినందించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా.**





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో సెప్టెంబర్ 28 ఆదివారం స్థలం విషయంలో జరిగిన వివాదంలో ఇటుక రాయిలతో దాడి చేసి ఒకరి మృతికి కారణమవడంతో పాటు, పలువురికి గాయాలు చేసి, పరారైన నిందితుడు రేలంగి నాగేశ్వరరావు అతని భార్య రేలంగి రమణలను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు రాయవరం ఎస్సై సురేష్ బాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన రాయవరంలో ఆదివారం ఘటన జరిగిన వెంటనే ఘటనా స్థలాన్ని ఇన్చార్జి డి ఎస్పీ, మంగళగిరి ఎఫ్.ఎస్.ఎల్ టీమ్, అమలాపురం క్లూస్ టీమ్ ఆధ్వర్యంలో పరిశీలించి ఆధారాలు సేకరించి, మండపేట రూరల్ సిఐ దొర రాజు నేతృత్వం లో దర్యాప్తు చేపట్టి సాక్షులను విచారించగా, రాయవరం గ్రామం పోలమ్మ అమ్మవారి గుడి పక్కన, పంచాయతీ వారి స్థలంలో గతంలో సత్రం ఉండేదని, దాని ఎదుటగా ఉన్న రావిచెట్టు వద్ద ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని పెట్టి, చాలాకాలం నుండి వెలంపేటకు చెందిన వెలమ సంఘ సభ్యులు పూజిస్తున్నారని, శిధిలావస్థలో ఉన్న సత్రం కూలిపోయిన తర్వాత ఆ స్థలం ఖాళీగా ఉండడంతో, ఆ ప్రదేశంలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని నిర్మించాలని వెలమ సంఘ సభ్యులు 2023 వ సంవత్సరంలో పనులు ప్రారంభించగా, ఆ స్థలం వెనుక, సరిహద్దు లో ఇల్లు కలిగిన రేలంగి నాగేశ్వరరావు దురుద్దేశ్యం తో ఆ భూమిని తాను మాత్రమే వాడుకోవాలనే ఆలోచనతో, ఆ స్థలం తనకు మాత్రమే చెందినదని చెప్పుకుంటూ, ఆ ప్రాంతంలో ఎటువంటి కట్టడాలు నిర్మించకుండా కోర్ట్ ను ఆశ్రయించగా, కోర్ట్ వారు సర్వే చేసి ఆ స్థలం ఎవరికి చెందినది కాదని పంచాయతి వారిదేనని ఆదేశాలు జారీ చేయడంతో అప్పటి నుండి వివాదాలు సద్దుమణిగాయని, కాగా సెప్టెంబర్ 28 ఆదివారం వెలమ సంఘ సభ్యులు దసరా నిమిత్తం ముత్యాలమ్మ గుడి వద్దకు వెళ్లి శుభ్రం చేసి, షెడ్డు ను నిర్మిస్తుండగా రేలంగి నాగేశ్వరరావు, అతని భార్య రేలంగి రమణ కలసి వెలమ సంఘ సభ్యులతో గొడవ పెట్టుకుని, వారి ఇంటి రెండవ అంతస్తు నుండి ఇటుక రాయిలతో వెలమ సంఘ సభ్యులపై దాడి చేయడంతో ఏడుగురికి గాయాలు కాగా, బోధంకి సత్యనారాయణ(51) కి బలమైన గాయములు కావడంతో రామచంద్రాపురం ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా చికిత్సపొందుతూ మరణించాడని, అనంతరం నిందితులు పరారైనట్లు తెలపగా, దర్యాప్తు అధికారి మండపేట రూరల్ సిఐ పి.దొర రాజు విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం ఉదయం మండపేట బై పాస్ రోడ్డు (సంఘం కాలనికి వెళ్ళే రోడ్) లో రాయవరం ఎస్సై సురేష్ బాబు, సిబ్బంది తో కలిసి పరారిలో ఉన్న నిందితులను అదుపులోకి తీసుకుని,రిమాండ్ నిమిత్తం కోర్ట్ కు తరలించినట్లు తెలిపారు. కాగా మండల కేంద్రమైన రాయవరం లో సంఘటన జరిగినప్పటి నుండి ఎలాంటి గొడవలు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రతా బలగాలను సమన్వయం పరుచుకుంటూ, శాంతి భద్రతలను విఘాతం కలగకుండా పరిస్థితులను అదుపులో ఉంచుతూ, మరణించిన వ్యక్తి అంత్యక్రియల వరకూ బందోబస్తును ఏర్పాటు చేసి, చాకచక్యంగా వ్యవహరించి, త్వరతగతిన నిందితులను అదుపులోకి తీసుకుని, వృత్తి లో నిబద్ధత కనబరిచిన అధికారుల తీరును, సాదారణ తనిఖిలో బాగంగా రాయవరం పోలీస్ స్టేషన్ కు సందర్శించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా సంఘటనా స్థలాన్ని పరిశీలించి మండపేట రూరల్ సిఐ పి. దొర రాజు, రాయవరం ఎస్సై సురేష్ బాబు, ఇతర పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## గంజాయి, స్మగ్లింగ్ వంటి నేరాలను సహించేది లేదు

**జిల్లా ఎస్పీ రాహుల్ మీనా**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలోని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ, రిసెప్షన్ రిజిస్టర్ తనిఖీ చేసి, మండల పరిధిలో నమోదవుతున్న నేరాలు తీరుతెన్ను లు కేసుల స్థితిగతులు వంటి పలు అంశాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు, ప్రజలకు అందుబాటులో ఉండాలని, బాధితులకు సత్వర సేవలు అందించాలని ఆయన సూచించారు, గ్రామ రిజిస్టర్ల్, హిస్టరీ సీట్స్, రౌడీ సీడ్స్, సస్పెక్ట్ సీట్స్ ను, ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆయన వివరించారు. అనంతరం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలలో అవగాహన కల్పించి వాటికి దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను సహించేది లేదని, స్మగ్లింగ్ వంటి నేరాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండపేట రూరల్ సిఐ పి దొర రాజు, రాయవరం ఎస్సై డి సురేష్ బాబు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవాపక్షోక్షవాలలో భాగంగా

# ఉచిత కంటి వైద్య శిబిరం

**నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా మండలంలో బిజెపి శ్రేణులు సేవలు**

**అక్టోబర్ 2 వరకూ సాగనున్న పక్షోక్షవాలు**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురిష్కరించుకుని దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు చేపట్టిన పక్షోక్షవాలలో భాగంగా రాయవరం మం డలం, వెంటూరు గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు చిరట్ల సుబ్బారావు నిర్వహణలో, కపిలేశ్వరపురం ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో, ఉచిత నేత్ర వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లొల్ల గ్రామ సర్పంచ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చాట్రాతి జానకి రాంబాబు మాట్లాడుతూ దేశ ప్రదాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని, జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన శస్త్ర చికిత్సలను కూడా ఉచితంగా నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగ పరచుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. రాయవరం బిజెపి మండల అధ్యక్షులు శాకా దుర్గా శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండపేట నియోజవర్గ బిజెపి కన్వీనర్ కోటిపల్లి సాయిరాం ప్రసాద్, చెల్లూరు వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ దేవల్ల వెంకట్రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీదేవి, నరాల రాంబాబు, పిల్లి సత్యనారాయణ, ముత్యాల వీర్రాజు చౌదరి, చింతా తమ్మిరెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి కార్యకర్తలు, నరేంద్ర మోడీ అభిమానులు,వృద్ధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలు మించితే అనర్హతే



**వరంగల్ :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నిలకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి (ఎస్ఈసీ) రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. రాష్ట్రంలో తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. ఆ తరువాత మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఐదు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ఎస్ఈసీ నిర్వహించనుంది.రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు, 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 1,67,03,168 మంది ఓటర్లు ఉండగా.. వారిలో పురుష ఓటర్లు 81,65,894.. మహిళా ఓటర్లు 85,36,770, ఇతరులు 504 మంది ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే, ఈ ఎన్నిల్లో ముగ్గురు పిల్లలు కలిగిన వారికి పోటీచేసే అవకాశం లేదు.ఇద్దరు పిల్లలు కన్నా ఎక్కువ మంది ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అనే నిబంధనను తొలగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది ఈ నిబంధనను ప్రభుత్వం తొలగిస్తుందని ఎదురు చూశారు. అదికాస్త జరగకపోవడంతో.. ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మేరకు ఈ నిబంధనను ఎత్తివేసి ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చుననే నిబంధన అమల్లోకి తెచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేసింది. అయితే, ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీచేసే అవకాశం కల్పిస్తారని భావించిన వారికి నిరాశే ఎదురైంది. తెలంగాణలో ముగ్గురు పిల్లల నిబంధనలో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు.ఏపీలో ముగ్గురు పిల్లల నిబంధనలో మార్పులు చేశారు. ప్రభుత్వం ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేసింది. ఆ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు, అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కలిగినవారు కూడా పోటీచేయొచ్చు. గతేడాది నవంబర్ నెలలో.. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నాసరే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించే చట్ట సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. దీంతో ఏపీలో ముగ్గురు పిల్లల నిబంధనను తొలగిపోయింది.అధిక జనాభాను నియంత్రించే క్రమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 మే30వ తేదీ నుంచి ముగ్గురు పిల్లల నిబంధన అమల్లోకి వచ్చింది. 1994లో తీసుకొచ్చిన ఈ నిబంధన వల్ల అప్పటి నుంచి స్థానిక ఎన్నికల్లో పోటీకి చాలా మందికి అడ్డంకిగా మారింది. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, పురపాలక ఎన్నికల్లో పోటీకి అనర్హులని ఆనాటి ప్రభుత్వం చట్టం చేసింది. దాదాపు 30ఏళ్లుగా ఈ నిబంధనే కొనసాగుతోంది. అయితే, గతేడాది ఏపీ ప్రభుత్వం ఈ నిబంధనను తొలగించగా.. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఈ నిబంధన కొనసాగుతూనే ఉంది. దీంతో తెలంగాణలో ప్రస్తుతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ముగ్గురు, అంతకంటే ఎక్కువ పిల్లలు కలిగిన వారు పోటీకి అనర్హులు పోటీచేసేందుకు సిద్ధమవుతున్న ముగ్గురు పిల్లలు కలిగిన వారికి షాకింగ్ విషయమేనని చెప్పొచ్చు.

## చెత్త చెదారంతో నిండి ఉన్న ఈదరపల్లి మంచినీటి చెరువు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం రూరల్ ఈదరపల్లి గ్రామపంచాయతీ వద్ద ఉన్న మంచినీటి చెరువు చెత్తా చెదారంతో అధ్వానంగా ఉంది. ఈ చెరువు నీటినే ఈదరపల్లి గ్రామ ప్రజలకు ఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీరు అందిస్తున్నారు. అయితే ఈ నీరు తాగడం వలన టైఫాయిడ్ లాంటి జ్వరాల బారిన పడుతున్నామని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. చాలా సార్లు తెలిపామని, చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చెరువును శుభ్రం చేయించాలని ఈదరపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు...

**వాడ వాడల అన్నదానాలు, సేవా కార్యక్రమాలు...**



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** మండపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రు శ్రీ వరప్రకాష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఆయన అభిమానులు నిర్వహించారు.ఉదయం నుండి ఆయన అభిమానులు,పలు వార్డుల నాయకులు, కార్యకర్తలు బాబు అండ్ బాబు కన్వెన్షన్ హాల్ నందు చేరుకుని దుస్సాల్వలు,మిఠాయిలు, పుష్పగుచ్చములతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు. అయన సన్నిహితుడు రాష్ట్ర ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ నేతృత్వంలో పలు కార్యక్రమాలు జరిగాయి. అనంతరం వారి అభిమానులు ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమలు లో భాగంగా అన్న క్యాంటీన్, 7వ వార్డ్ లో గల ఆదర్శ స్వచ్ఛంద సేవా సంస్థ, బస్టాండ్ వద్ద గల నేరెళ్ల పైడిరాజు నిర్వహించే అన్నదాన శిబిరాలలో అన్నదానం చేశారు. మయూరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఆయన అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆయన అభిమానులు మరికొందరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు,పండ్లు పంపిణీ చేశారు. పలు వార్డులలో, పలు సంఘాల నాయకులు,ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ లలో పాల్గొని కేక్ కటింగ్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రజలు, అభిమనులు,టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,యువత చూపిన ఆధరాభిమానాలకి ఎన్నటికి మర్చిపోనని మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శీరంగి ఈశ్వరరావు,బండి గోవిందు,ఎండీ అత్తావుర్ రెహ్మాన్,వాస రవికిరణ్,జాగు నెహ్రు,మల్లిపూడి రామారావు,టీడీపీ టౌన్ అధ్యక్షులు మచ్చ నాగు,చింతలపూడి సత్తిబాబు,బొడ్డు రామకృష్ణ,గున్న శ్రీను, పాలచర్ల వెంకన్నబాబు,నవర జోగేష్,షేక్ కరీం (మెకానిక్), కోళ్ల గోవిందు,డ్వాక్రా సంఘాల మహిళలు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును కలిసిన ఉంగరాల సంతోష్ ..



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** మండపేట నియోజకవర్గ వైయస్ఆర్ పార్టీ ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ రాష్ట్ర సబార్డినేట్ కమిటి చైర్మన్ తోట త్రిమూర్తులు ను వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగ అధికార ప్రతినిధి ఉంగరాల సంతోష్ మర్యాదపూర్వకంగా కలిశారు. మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసీపీ కార్యాలయం లో తోటను కలిసి అభినందనలు తెలిపారు. తోట త్రిమూర్తులు ఆయన్ను సత్కరించారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ముఖ్యంగా యువతను ఆకట్టుకునే విధంగా కార్యక్రమాలు చేపట్టి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఆర్టిఐ యాక్ట్ విభాగ అధ్యక్షులు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్, వైసిపి నాయకులు దార్ల అబ్రహం ,మడికి ఆనందరావు, తణుకు అశోక్, కోళ్ల శ్రీనివాస్, కోణాల సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ గాంచిన హెడ్ కానిస్టేబుల్ సంసాని రాంబాబు.

**ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్ పి రాహుల్ మీనా**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** జిల్లా పోలీస్ కార్యాలయం నుండి పదవీ విరమణ గాంచిన హెడ్ కానిస్టేబుల్ సంసాని రాంబాబుని ఘనంగా సత్కరించిన జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా ఐ.పి.ఎస్. రావులపాలెం పట్టణ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సంసాని రాంబాబు సెప్టెంబర్ 30. 2025 మంగళవారం రిటైర్ అవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవి విరమణ గాంచిన హెడ్ కానిస్టేబుల్ సంసాని రాంబాబు ని ఘనంగా సత్కరించి, వారు పోలీస్ డిపార్ట్మెంట్ కి అందించిన సేవలను కొనియాడారు.హెడ్ కానిస్టేబుల్ సంసాని రాంబాబు 27 ఏళ్ల పాటు డిపార్ట్మెంట్ కి విలువైన సేవలను అందించినట్లు, రాంబాబు సర్వీస్ లో మొదటగా 1998 సం. లో అంబాజీపేట పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు ప్రారంభించి తరువాత గంగవరం, రావులపాలెం, ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించారు. 2019 సం. లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన అనంతరం అన్నవరం పోలీస్ స్టేషన్, రావులపాలెం పట్టణ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వర్తించినారు. తన విధినిర్వహణలో ప్రజల మన్ననలు పొంది వారి జూనియర్ లకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. రాహుల్ మీనా ఐపీఎస్,అడిషనల్.ఎస్ పి. ఎ.వి.ఆర్.పి.బి. ప్రసాద్, కోతపేట డి ఎస్ పి,ఎస్. మురళీకృష్ణ , ఎ ఆర్. ఆర్ ఐ కోటేశ్వరరావు ఎస్ బి ఇన్స్పెక్టర్ పుల్లారావు .డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ వి.శ్రీనివాస్,రావులపాలెం పట్టణ సి ఐ ఎమ్.శేఖర్ బాబు, ఇతర అధికరులుతో పాటు పదవీ విరమణ గాంచిన హెడ్ కానిస్టేబుల్ ఎస్.రాంబాబు కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆప్తులు హాజరైనారు.

# సర్వ్ విత్ హార్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు 20 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలంలో సర్వ్ విత్ హార్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ వేమగిరి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో రామచంద్రపురం గ్రామంలో వృద్ధులకు,వికలాంగులకు,పేద ప్రజలకు వంద మందికి 13 రకాల నిత్యవసర వస్తువులు,7 రకాల వెజిటేబుల్స్ తో కూడిన దుప్పట్లు,వస్త్రాలు కలిగిన కిట్లను వంద మందికి ఉచితంగా ఈ సేవా సంస్థ ద్వారా అందించారు. ఈ సందర్భంగా వేమగిరి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ నేడు పేద ప్రజలకు అందించిన ఒక్కొక్క కిట్టు 2500 రూపాయల విలువ ఉంటుందని అన్నారు. పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించడంలో సర్వ్ విత్ హార్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు నాకు ఎంతగానో సహకరిస్తున్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నని ప్రశాంత్ కుమార్ అన్నారు. ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతినెల అనాధలకు,రోడ్డు పక్కన ఉండే నిరు పేదలకు, వృద్ధులకు వికలాంగులకు ఉచితంగా ఆహారాన్ని వితరణ చేస్తున్నామని తెలిపారు. మరి కొన్నిసార్లు దాతలు ద్వారా పుట్టినరోజులు మరియు స్పెషల్ డేస్ పురస్కరించుకుని పేదలకు ఆహారాన్ని అందించుటలో,రహదారి వెంబడి ఉండే అనాధలకు ఆహారాన్ని అందించుటలో వాలంటరీ సేవలను అందిస్తున్నా మని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఎంతోమం దికి విద్యను అభ్యసించడానికి మరియు వైద్య సేవలు అవసర మైన వారికి మా వంతు సహకారంగా ఆర్థిక సహకారాన్ని





అందించామని అన్నారు. ఇప్పటివరకు మేము 5 మందికి మా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచితంగా ట్రై సైకిల్స్ ను వికలాంగులకు అందించామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో దోమల తెరలను,టార్చ్ లైట్లను పేద ప్రజలకు అందించామని అన్నారు. సర్వ్ విత్ హార్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పని చేయుచున్న మేమంతా చిన్న చిన్న ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటూ ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఈరోజు పేద ప్రజలకు కిట్లను పంపిణీ చేయుటలో సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ముఖ్య అతిథిగా హాజరై పలువురు పేద ప్రజలకు కిట్లను అందించారని అన్నారు. మా సేవలను వినియోగించుకొనుటకు అలాగే మా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పేద ప్రజలకు మరిన్ని సేవలను అందించుటకు మంచి మనసుతో ఎవరైనా ముందుకు వస్తే 9059671228 గల ఫోన్ నెంబర్ ను సంప్రదించవచ్చునని వేమగిరి ప్రశాంత్ అన్నారు. ఈ నేపథ్యంలోనే వచ్చిన వృద్ధులకు వికలాంగులకు పేద ప్రజలకు వందమందికి ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వ్ విత్ హార్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు యడ్ల గణేష్ కిరణ్,హుస్సేన్ రబ్బాని,లంక శ్రీనివాస్,ఎన్ ఎస్ ఎస్ ఫణి, ఆనిమిల్లి జ్ఞానేంద్ర,సీతానగరం మండల శ్రీశ్రీశ్రీ దుర్గాభవాని ఆటో యూనియన్ సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు దూరంగా వైద్యం..బాబు బినామీలకు నైవేద్యం...

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ఆపాలి.

## వైద్య విద్యను వ్యాపార శాలలుగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ పరం చేయడం ఆపాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెడికల్ కాలేజీలలో ప్రైవేట్ పరం చేయడం ఆపాలని ఆందోళన నిర్వహిస్తున్నామని అన్నా రు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి పి విధానం ద్వారా రాష్ట్రంలో నిర్మితమైన 17 మెడికల్ కాలేజీల ను ప్రైవేటుపరం చేస్తుండడం దారుణమని అన్నారు. ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ పాందోళన నెరవేస్తున్నామని అన్నారు. మెడికల్ విద్య పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. 2019లో మెడికల్ విద్య పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండాలని నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్రం నుంచి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేయించారని వివరించారు. ఈ 17 మెడికల్ కాలేజిల్లో సుమారు 5 మెడికల్ కాలేజీలు ఇప్పటికే పూర్తయి తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు పూర్తి కాలేదంటూ






దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ను చంద్రబాబు తన బినామీలకు పీపీపీ విధానం ద్వారా దారదత్తం చేసేందుకే కుట్ర పలుతున్నారని ఆరోపించారు. అన్ని తరగతుల వారికి వైద్య , విద్య అందుబాటులో ఉంచేందుకు మెడికల్ కాలేజీ ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క శ్రీ నగేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో విద్య వైద్యం ప్రభుత్వమే కల్పించాలని వ్రాసారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. సంపద సృష్టిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన వ్యక్తిగత సంపద సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు మాట్లాడుతూ విద్య వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. కోటలో ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేయడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ విధానం రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరే చిన్ని,దాసి వెంకట్రావు, ఉల్లం రవి, ఎల్.వి ప్రసాద్,గారా త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 22వ శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు..

- అష్టమి సందర్భంగా మహా అన్న ప్రసాదం సమర్పణ
- 3వేల మంది భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా రాజమహేంద్రవరం రూరల్ బుచ్చియ్యనగర్,డాబా కొట్టు సెంటర్ వద్ద వేంచేసి ఉన్న శ్రీవిజయదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రి మహోత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులు దేవిని వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అష్టమి సందర్భంగా సరస్వతి దేవి అలంకరణతో పూజలు నిర్వహించి 3 వేల మందికి పైగా భక్తులకు మహా అన్న ప్రసాదం వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాజమండ్రి రూరల్ బుచ్చయ్య నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ అమ్మవారి నవరాత్రి మహోత్స వాలు గత 22 సంవత్సరాలు కాలంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుచ్చియ్య నగర్ గ్రామ ప్రజల సహకారంతో ప్రతి ఏడాది నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నా





మని పేర్కొన్నారు.నవరాత్రి మహోత్సవాలు నిర్వహించేందుకు సహకరించిన గ్రామ ప్రజలకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మండపాలకు, పందిళ్లకు ఉచిత కరెంటు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విజయనగర్లో విజయదశమి మహోత్సవాలు జరుపుకునేం దుకు సహకరించిన పోలీసులకు రెవెన్యూ ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆకాశపు గోవింద గోపికృష్ణ ( చిన్ని ), ఆనంద్, సత్యనారాయణ, అట్టాడ శ్రీను, సిహెచ్. ఆనందరావు, వావిలపల్లి సత్యనారాయణ,కెల్లా రాము,కెల్లా రామకృష్ణ, శ్రీను జామి,కే. శ్రీను, కె. సురేష్ ,సియాద్రి రవి,కట్ట శ్రీను, పసుపులేటి రాజు, సిహెచ్ లక్ష్మణరావు, పి. చిన్నారావు, వాశంశెట్టి శ్రీను, డి. శేఖర్,వావిలపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న మహాకరుణ ధ్యాన మహాయజ్ఞం...

- మెగా శాఖాహార సద్భావనా ర్యాలీ..
- నిర్వాహకులు దారపు నాగిరెడ్డి వెల్లడి.

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బ్రహ్మశ్రీ పితామహ సుభాష్ పత్రిజీ స్ఫూర్తితో శ్రీ వశిష్ట గౌతమి పిరమిడ్ మహాశక్తి క్షేత్రం స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2వ తేదీన విజయదశమి, గాంధీ జయంతిని పురస్కరించు కుని మహా కరుణ ధ్యాన మహాయజ్ఞం,మెగా శాఖాహార సద్భావనా ర్యాలీ నిర్వహిస్తున్నారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ర్యాలీ నిర్వాహకులు దారపు నాగిరెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం 8 గంటల నుంచి అన్ని ఆధ్యాత్మిక సంస్థల కలయికతో ఈ రెండు భారీ కార్యక్రమాలు తలపెట్టామని తెలిపారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వద్ద మహా సంగీత విద్వాంసులచే సంగీత వేణునాధ ధ్యానం,9 గంటలకు శాఖాహార సద్భావనా ర్యాలీ, అనంతరం సంగీత ధ్యానం, ప్రముఖ గురువులు, ముఖ్య అతిథులు, సీనియర్ పిరమిడ్ మాస్టర్ల అనుభవాలు, ఆధ్యాత్మిక






సందేశాలు ఉంటాయన్నారు.సుభాష్ పత్రిజీ చెప్పిన విధంగా సులభమైన ధ్యాన ప్రక్రియలు,శాఖాహార ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తామన్నారు. సుమారు 5వేల మంది వరకు ఈ ర్యాలీలో,ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో చిట్టూరిమూర్తి,పిరమిడ్ హౌస్ అధ్యక్షుడు శ్రీనివాస్, విజయలక్ష్మి,సూరా రెడ్డి, చిట్టిబాబు,వాసు, రత్నారెడ్డి,రాఘవరెడ్డి, అనిత,రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపూడి గేటు వద్ద 408కేజీల గంజాయి పట్టివేత- సీఐ సత్య కిషోర్.

- ఇద్దరు ముద్దాయిల అరెస్టు.
- ఐసర్ వ్యాన్ స్వాధీనం.



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** బూరుపూడి గేటు వద్ద ఈరోజు ఉదయం ముందస్తు సమాచారం ప్రకారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా 408కేజీల గంజాయి దొరికినట్టు కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సత్య కిషోర్ అన్నారు. మంగళవారం కోరుకొండ పోలీస్ స్టేషన్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈగల్ టీం సమాచారం మేరకు ఎస్సై నాగార్జున, సిబ్బంది బూరుపూడి గేటు వద్ద తనిఖీ చేస్తుండగా తమిళనాడుకు చెందిన %అ63 ఎన% 6545 ఐసర్ వ్యాన్లో 408 కేజీల గంజాయి దొరికిందని,దాని విలువ సుమారు 22లక్షలు ఉంటుందన్నారు. కత్తిపూడి వద్ద ఈ గంజాయిని ఐసర్ వ్యాన్ లో లోడ్ చేసి, తమిళనాడు తరలిస్తున్నారన్నారు. ప్రధాన నిందితుడు కుమార్ పరారీలో ఉన్నాడని, అండి సెల్వం వేల్మురుగన్, నాగేంద్రన్ లను అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తున్నామన్నారు.ఈ ఏడాదిలో వివిధ తనిఖీలలో సుమారు రెండువేల కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బంది సత్తిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, పైడినాయుడు, గోవిందులను సిఐ సత్య కిషోర్, ఎస్సై నాగార్జున అభినందించారు.

## ములకల్లంక గ్రామ ప్రజలు వరద ఉధృతిపై అప్రమత్తంగా ఉండాలి - తాసిల్దార్ శ్రీనివాస్




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** ఎగువ కురిసిన వర్షాలకు రోజు రోజుకూ వరద ప్రవాహం పెరుగుతుందని దాంతో ఏటి పట్టి ప్రాంతం నందు వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్ అన్నారు. ములకల్లంక నుండి బొబ్బిల్లంక ప్రయాణించే ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో బోటు ద్వారా జాగ్రత్తగా ప్రయాణించాలని అన్నారు.ల ములకల్లంక, బొబ్బిల్లంక గ్రామాల రైతులు తమ పశువులను జాగ్రత్త పరుచుకోవాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బొబ్బిల్లంక గట్టు నందు ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామని తెలిపారు.

## మృతి చెందిన వీఆర్ఏ ఏసు రత్నం కుటుంబీకులను పరామర్శించిన తహసిల్దార్ అంకం శ్రీనివాస్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం నాగంపల్లి గ్రామం నందు వి. ఆర్ ఎ గా విధులు నిర్వహించుచున్న సనమండ్ర ఏసు రత్నం అనారోగ్యం కారణంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సేవలు పొందుతూ మృతి చెందడంతో మంగళవారం మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్ యేసు రత్నం నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యేసు రత్నం మృతి పట్ల ఆయన భార్య అయిన మంగమ్మను జరిగిన సంఘటనపై ఆరా తీశారు. గవర్నమెంట్ నుంచి వీఆర్ఏ ఏసురత్నం మృతి చెందడం వలన పదివేల రూపాయలను ఎమ్మార్వో యేసు రత్నం భార్య అయిన మంగమ్మకు అందజేశారు. ఏసు రత్నం కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండమని యేసు రత్నం సర్వీసును బట్టి మరి కొంత వారికి రావలసినవి వస్తాయని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గాదేవి అమ్మవారికి జక్కంపూడి ప్రత్యేక పూజలు.

### వేద పండితుల వేద ఆశీస్సులు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా 9వ రోజు అమ్మవారిని శ్రీ కనకదుర్గమ్మగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం రాజానగరం మాజీ శాసనసభ్యులు,వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో జక్కంపూడి రాజా, కొండపల్లి దుర్గారావులను పూలమాలవేసి సాల్వో ఘనంగా సత్కరించారు. అనంతరం జక్కంపూడి రాజాకు వేద పండితులు వేద ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నీరుకొండ బాబ్జి, తాడి హరిచంద్రప్రసాద్ రెడ్డి, బొరుసు బద్రి, కేతినేని అశోక్, కోలా వీరేష్, కాలచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మనమే రూటు మారుద్దాం!




న్యూఢిల్లీ

అనుకున్నదే అవుతోంది. భారత్‌ను బెదిరించడానికో.. లేక నిజంగానే అమెరికాను మళ్లీ గొప్పదేశంగా నిలపడానికో.. అమెరికన్లకే ఎక్కువగా ఉద్యోగాలు రావాలనే ఉద్దేశంతోనో.. హెచ్–1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ తీసుకున్న నిర్ణయం బెడిసికొడుతున్నట్టు కనిపిస్తోంది! ఎందుకంటే.. వ్యాపారాలకు సెంటిమెంట్లు కాదు.. లాభాలే ముఖ్యం. ఈ క్రమంలోనే.. చాలావ రకూ అమెరికా కంపెనీలు ఈ అడ్డంకిని అధిగమించేందుకు దారులు వెతుకుతున్నాయి. 'ట్రంప్ ఇక్కడికి ఉద్యోగుల్ని రానివ్వకపోతే.. మనమే ఉద్యోగులు ఎక్కువగా దొరికే చోటుకు వెళ్దాం' అనుకుంటున్నాయి. అందులో భాగంగా.. భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీల) నుంచి (ఆఫ్‌షోర్) కార్యకలాపాలను క్రమంగా పెంచుతున్నాయి. గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీల్లో సగానికిపైగా.. అంటే 1700 జీసీసీలు ఒక్క భారతదేశంలోనే ఉన్నాయి. ఐటీ, కృత్రిమ మేధ నుంచి ఔషధాలు, టీకాల అభివృద్ధి దాకా ఎన్నో రంగాలకు చెందిన అంతర్జాతీయ దిగ్గజ సంస్థల గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు మనదేశంలో ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబై, పుణె, గుర్గావ్ వంటి నగరాలు ఈ జీసీసీలకు కేంద్రాలుగా ఉన్నాయి. గూగు ల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, గోల్డ్‌మ్యాన్ శాక్స్, జేపీమోర్గాన్, షెల్, జీసీ, సీమన్స్, బోష్ వంటి దిగ్గజ సంస్థలు మనదేశంలో పెద్ద ఎత్తున జీసీసీలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. అమెజాన్‌కైతే ప్రపంచంలోనే అతిపెద్ద జీసీసీ మనదేశంలోనే (అమెజాన్ ఇండియా డెవల్‌పమెంట్ సెంటర్) ఉంది. జీసీసీలంటే కేవలం ఔట్‌సోర్సింగ్ కేంద్రాలు కావు. ప్రొడక్ట్ డెవల్‌పమెంట్ నుంచి అత్యంత అధునాతన పరిశోధనల దాకా అన్ని కార్యకలాపాలూ జరుగుతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే.. అంతర్జాతీయంగా తమ కార్యకలాపాలను నిరంతరాయంగా నిర్వహించుకోవడానికి కంపెనీలు ఏర్పాటు చేసుకునే వ్యవస్థలివి. బెంగళూరులో అత్యధికంగా ఐటీ జీసీసీలు ఉండగా.. హైదరాబాద్‌లో టెక్నాలజీ, డేటా, ఏఐ కంపెనీలకు సంబంధించిన జీసీసీలున్నాయి. అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు కలిగిన సిబ్బంది దొరకడం భారత్‌లో సులువు కాబట్టే కంపెనీలు వాటిని ఇక్కడ ఏర్పాటుచేస్తున్నాయి. ట్రంప్ నిర్ణయాల నేపథ్యంలో.. ఇప్పుడు కంపెనీలన్నీ తమ కార్యకలాపాలను ఈ జీసీసీల ద్వారా మరింత విస్తరించుకునే ప్రణాళికల్లో ఉన్నాయని డెలాయిట్ ఇండియాకు చెందిన రోహన్ లోబో తెలిపారు. నిజానికి ట్రంప్ హెచ్1బీ వీసా ఫీజుల పెంపు నిర్ణయంతో సంబంధం లేకుండానే భారత్‌లోని జీసీసీల సంఖ్య భారీగా పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయని.. 2030 నాటికి ప్రపంచంలోని 2200 కంపెనీల జీసీసీలు ఇండియాలో ఏర్పాటవుతాయని, జీసీసీ మార్కెట్ విలువ 10 వేలకోట్ల డాలర్లకు (దాదాపు రూ.9 లక్షల కోట్లకు) చేరుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో అది ఇంకా జోరందుకునే అవకాశం ఉందని వారు విశ్లేషిస్తున్నారు.

## కాంగ్రెస్ పాలనలో కమీషన్లు డబుల్

బెంగళూరు

కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు పిండడంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీని మించిపోయింది. గతంలో కర్ణాటకలో అధికారంలో ఉన్న బీజేపీ 40 శాతం కమీషన్లు వసూలు చేస్తోందంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసిన కాంట్రాక్టర్లు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు క్లియర్ చేసేందుకు అంతకు రెట్టింపు కమీషన్లు పిండుతోందని ఆరోపించారు. కర్ణాటక రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం(కేఎస్‌సీఏ) చేసిన తాజా ఆరోపణలు రాష్ట్రంలో రాజకీయ దుమారానికి దారితీశాయి. దీన్ని అవకాశంగా తీసుకున్న ప్రతిపక్ష బీజేపీ రాష్ట్రంలోని సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ఏటీఎం సర్కార్‌గా అభివర్ణించింది.
2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని బీజేపీ సర్కార్ అవినీతిని ప్రధాన నినాదంగా చేసుకున్న కాంగ్రెస్ లబ్ధిపొంది అధికారాన్ని చేజిక్కించుకుంది. కాంట్రాక్టర్ల బిల్లులు క్లియర్ చేసేందుకు అప్పట్లో బీజేపీ సర్కార్ 40 శాతం కమీషన్లు తీసుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 80 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేఎస్‌సీఏ ఆరోపించింది. పెండింగ్ బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ కాంట్రాక్టర్ల సంఘం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఓ లేఖ కూడా రాసింది.

**ముడుపులు చెల్లిస్తేనే బిల్లుల చెల్లింపులు..**

కాంగ్రెస్ పాలనలో అవినీతి పరాకాష్ఠకు చేరుకుందని ఇటీవల సిద్ధరామయ్యకు రాసిన లేఖలో కేఎస్‌సీఏ ఆరోపించింది. బీజేపీ పాలనతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వంలోని కనీసం 8 శాఖలలో కమీషన్లు రెట్టింపు అయ్యాయని సంఘం అధ్యక్షుడు ఆర్ మంజునాథ్, ప్రధాన కార్యదర్శి జీఎం రవీంద్ర సంతకాలతో కూడిన లేఖ పేర్కొంది. మా పార్టీ అధికారంలోకి వస్తే బిల్లులు క్లియర్ చేసేందుకు కమీషన్లు కోరబోమని ప్రతిపక్ష నాయకుడిగా అప్పట్లో మీరు(సిద్ధరామయ్య) చెప్పారు. అయితే 8 శాఖలలో కమీషన్లు రెట్టింపు అయ్యాయని తెలియచేసేందుకు చింతిస్తున్నాము అని కేఎస్‌సీఏ తన లేఖలో ఆరోపించింది. ముడుపులు చెల్లించిన బిల్లులనే ప్రభుత్వం ఆమోదిస్తోందని కూడా వారు తమ లేఖలో ఆరోపించారు.

## కక్ష సాధించాలనుకుంటే.. నన్ను ఏమైనా చేయండి

చెన్నై

తమిళనాడులోని కరూర్‌లో 41 మంది మృతి కారణమైన తొక్కిసలాట దుర్ఘటనపై 'తమిళగ వెట్రి కళగం(టీవీకే)' అధినేత విజయ్ ఎట్టకేలకు స్పందించారు. ఇలాంటి బాధాకరమైన స్థితిని తన జీవితంలో ఎన్నడూ చూసి ఎరుగనని, త్వరలోనే బాధితులను కలుసుకుంటానని చెప్పారు. కరూర్‌లో ఏం జరిగిందో ప్రజలు చూస్తూనే ఉన్నారని, త్వరలోనే అన్ని వాస్తవాలూ బయటకు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కక్ష సాధించాలనుకుంటే తనను ఏమైనా చేయాలని, కానీ తన అనుచరులను మాత్రం వదిలేయాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌కు విజ్ఞప్తి చేశారు. తన రాజకీయ పయనం మరింత దృఢంగా, మరింత ధైర్యంగా కొనసాగుతుందని ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం 4 నిమిషాల 45 సెకండ్ల నిడివి కలిగిన వీడియో సందేశాన్ని విజయ్ విడుదల చేశారు. "అందరికీ నమస్కారం. నా జీవితంలో ఇలాంటి బాధాకరమైన స్థితి ని చూసి ఎరుగను. హృదయమంతా ఒకటే బాధ. నామీద పెట్టుకున్న అభిమానానికి, ఆప్యాయతకు ప్రజలకు ధన్యవాదాలు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని మాకిచ్చిన స్థలంలోనే ప్రచారం చేశాం. ఈ విషయంలో మేమెలాంటి తప్పూ చేయలేదు. అయినా జరగకూడనిది జరిగిపోయింది" అని విజయ్ పేర్కొన్నారు. కాగా, తన అభిమాన నటుడిపై విమర్శలు రావడంతో తట్టుకోలేని టీవీకే నేత, విల్లుపురం జిల్లా వీరపట్టు గ్రామానికి చెందిన అయ్యప్పన్(50) సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకున్నారు.

# 68.5 లక్షల ఓటర్ల తొలగింపు

న్యూఢిల్లీ/పట్నా



వచ్చే నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) దాదాపు 68.5 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించింది. గత జూన్ 24న 7.89 కోట్ల మంది ఓటర్లుండగా, మంగళవారం ప్రకటించిన తుది జాబితాలో 7.42 కోట్ల మందే ఉన్నారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తుది జాబితాలోనూ మరో 3.66 లక్షల మంది పేర్లను తొలగించడంతోపాటు కొత్తగా 21.53 లక్షల మందిని జత చేసింది. కేంద్రంలోని అధికార బీజేపీ ఆదేశాల మేరకే బిహార్‌లో పౌరసత్వ తనిఖీ తరహాలో ఎస్ఐఆర్ నిర్వహిస్తోందని విపక్షాలు దుమ్మెత్తిపోశాయి. కానీ, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. దీంతో పౌరసత్వ తనిఖీ తరహాలో ఎస్ఐఆర్‌ను ఈసీ నిర్వహిస్తోందని, దీనికి చట్టబద్ధత ఉందా? అని సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. కాగా, 3 నెలలు సాగిన ఎస్ఐఆర్ తర్వాత గత ఆగస్టు ఒకటో తేదీన ప్రకటించిన ఓటర్ల జాబితాలో 65 లక్షల మందిని తొలగించింది. మృతులు, శాశ్వతంగా ఇల్లు మారిన వారు, పలు చోట్ల పేర్లు నమోదు చేసుకున్న వారు, జాడ తెలియని వారి పేర్లను పోలింగ్ బూత్ స్థాయి అధికారుల నిర్ధారణతో తొలగించినట్లు ఈసీ పేర్కొంది. ఇక, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ప్రకటించే అనుబంధ జాబితాతో తుది ఓటర్ల జాబితాలో స్వల్పంగా మార్పులు చేర్పులుండొచ్చునని ఈసీ వివరించింది. ఎస్ఐఆర్‌లో భాగంగా ఈసీ ఆదేశాల ప్రకారం 7.89 కోట్ల మంది ఓటర్ల జాబితాలో 2003 తర్వాత ఓటర్లుగా నమోదైన వారు పౌరసత్వంతోపాటు తమ అర్హతలను రుజువు చేసే పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టనున్నట్లు గత జూన్ 24న ప్రకటించిన ఈసీ.. తొలుత వచ్చే నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగే బిహార్‌లో ప్రారంభించింది. రెండు దశాబ్దాలుగా వార్షిక ఓటర్ల సవరణ మినహా తాజా ఓటర్ల జాబితాను రూపొందించేందుకే ఎస్ఐఆర్ చేపట్టామని గత జూన్ 24న ప్రకటించింది. దీనికి శరవేగంగా పట్టణీకరణ, తరచూ వలసలు, ఓటర్లుగా నమోదైన యువజనులు, మృతుల పేర్లు నివేదించకపోవడం, విదేశీ అక్రమ వలసదారుల పేర్ల నమోదు వంటి అంశాలు కారణాలని వివరించింది. ఈసీ ఆదేశాల ప్రకారం 1987 జూలై ఒకటో తేదీ నుంచి 2004 డిసెంబర్ రెండో తేదీ మధ్య జన్మించిన ఓటర్లు.. తమతోపాటు తల్లిదండ్రుల పత్రాలు సమర్పించాలి. ఈ నిబంధనలన్నీ 1955లోని పౌరసత్వ చట్టంలోనివే కావడం గమనార్హం. ఓటర్ల పౌరసత్వ తనిఖీకి ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రాజ్యాంగంలోని 326వ అధికరణం ప్రకారం ప్రస్తుతం ఓటరుగా పేరు నమోదు చేసుకునేందుకు వినియోగిస్తున్న ఫామ్–6 ప్రకారం పౌరసత్వ ధ్రువీకరణ అవసరం లేదు.

**పట్నాలో పెరిగిన 1.63 లక్షల మంది ఓటర్లు**

బిహార్ రాష్ట్ర రాజధాని పట్నా జిల్లాలో కొత్తగా 1.63 లక్షల మంది ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. పట్నా జిల్లాలోని 14 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఆగస్టు ఒకటో తేదీన ప్రకటించిన 48.15 లక్షల మంది ఓటర్లకు ఇది అదనం. జిల్లాలో 22.75 లక్షల మంది మహిళా ఓటర్లు ఉండగా, డిఘా సెగ్మెంట్‌లో అధికంగా 4.56 లక్షల మంది ఉన్నారు.

# గంటకో రైతు.. ఉరి కొయ్యకు!

-మొదటిపేజీ తరువాయి



నిత్యకృత్యమయ్యాయి. పసిమొగ్గలపై మృగాళ్ల దాడులు తీవ్రమయ్యాయి. మొత్తంగా దేశంలో నేరాలు–ఘోరాలు రాజ్యమేలుతున్నాయి.
జాతీయ నేర గణాంక బ్యూరో (ఎన్సీఆర్బీ–2023) విడుదల చేసిన తాజా గణాంకాలే దీనికి రుజువు. అంతేకాదు ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలు సామాన్యుల జీవితాలను కకావికలం చేస్తున్నాయి. ఇలా ముప్పేట దాడులతో ఒకవైపు పేద, మధ్యతరగతి ప్రజానీకం అల్లాడుతుంటే.. ప్రధాని మోదీ సహా అధికార పార్టీ నేతలందరూ ఓట్ల వేటలో బిజీగా ఉండటం సర్వత్రా విమర్శలకు తావిస్తున్నది.
జీవితానికి అన్నదాత రాజీనామా ప్రభుత్వం నుంచి ఆసరా లేకపోవడం.. అప్పుల బాధలు తాళలేక దేశంలో గంటకు ఓ రైతన్న ప్రాణాలు తీసుకొంటున్నట్టు ఎన్సీఆర్బీ తాజా గణాంకాలను బట్టి తెలుస్తున్నది. 2023లో వ్యవసాయ రంగంలో పనిచేసే 10,700 మంది రైతులు, రైతుకూలీలు ఆత్మహత్యకు పాల్పడ్డట్టు ఎన్సీఆర్బీ నివేదిక కుండబద్దలు కొట్టింది. రైతు ఆత్మహత్యల్లో 38.5 శాతం వాటాతో బీజేపీపాలిత మహారాష్ట్ర తొలి స్థానంలో ఉండగా, 22.5 శాతం వాటాతో కాంగ్రెస్ పాలిత కర్ణాటక రెండో స్థానంలో నిలిచింది. దేశంలో వివిధ కారణాలతో 2023 ఒక్క ఏడాదిలోనే 1,71,418 మంది ఆత్మహత్యకు పాల్పడ్డట్టు నివేదిక వెల్లడించింది. ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, నిరుద్యోగం తదితర సమస్యలతోనే దేశంలో ఆత్మహత్యలు పెరిగినట్టు నివేదికను బట్టి తెలుస్తున్నది.

**మహిళలకు భద్రత ఏదీ?**

ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు విహరిస్తారని అంటారు. అయితే, బీజేపీ పాలనలో దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. 2023 ఒక్క ఏడాదిలోనే దేశవ్యాప్తంగా 4,48,211 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగాయి. ఈ నేరాల్లో బీజేపీపాలిత రాష్ట్రాలు టాప్–3 స్థానాల్లో ఉండటం గమనార్హం. 66,381 కేసులతో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉండగా, 47,101 కేసులతో మహారాష్ట్ర రెండో స్థానంలో, 45,450 కేసులతో రాజస్థాన్ మూడో స్థానంలో నిలిచింది.
మహిళలపై నేరాల్లో హత్యలు, లైంగిక దాడులు, లైంగిక వేధింపులు, కిడ్నాప్‌లు, గృహహింస, వరకట్న వేధింపులు తదితరాలు ప్రధానంగా ఉన్నాయి. ఇక చిన్నారులపై జరుగుతున్న నేరాలు కూడా అంతకంతకూ పెరుగుతున్నాయి. ఒక్క ఏడాదిలోనే 1,77,335 మంది పిల్లలపై దారుణాలు జరిగాయి. 2022తో పోలిస్తే ఈ నేరాలు 9.2 శాతం మేర పెరిగాయని నివేదిక వెల్లడించింది.

**దళితులపై దాష్టీకం**

2022తో పోలిస్తే 2023లో ఎస్టీలపై నేరాలు ఏకంగా 28.8 శాతం పెరిగాయి. 2022లో ఎస్టీలపై నేరాలు 10,064గా ఉండగా, ఆ మరుసటి ఏడాది 12,960కి పెరిగాయి. 2023లో మణిపూర్‌లో జరిగిన హింసాత్మక ఘటనలతో యావత్తు ప్రపంచం విస్మయానికి గురైంది. దీనికి నిదర్శనంగా 2023లో ఎస్టీలపై ఎక్కువ నేరాలు జరిగిన రాష్ట్రాల్లో 3,399 కేసులతో మణిపూర్ అగ్రస్థానంలో నిలిచింది. ఇక, 2023లో దేశవ్యాప్తంగా 27,721 హత్యలు జరిగాయి. 2023లో 86,420 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయి. 2022తో పోలిస్తే సైబర్ క్రైమ్ కేసులు 2023లో 31.2 శాతం పెరిగినట్టు తెలుస్తున్నది. ఇదిలాఉండగా 2023లో రోడ్డు ప్రమాదాల్లో 1.73 లక్షల మంది మరణించినట్టు నివేదిక వివరించింది. మొత్తంగా మోదీ ప్రభుత్వ హయాంలో నేరాలకు అడ్డాగా దేశం మారిందని, శాంతి–భద్రతలు, ప్రజా సంక్షేమం గాలిలో దీపంగా మారిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రైతన్న ఉసురు ఇలా**

వ్యవసాయ రంగంలో ఆత్మహత్యలు–10,700
రైతులు–4,690
రైతు కూలీలు–6,010
బలవన్మరణం ఇలా..
ఏడాదికి 10,700
నెలకు 892
రోజుకు–30
గంటకు 1 (సగటున)
ఆత్మహత్యలు ఎక్కడ ఎలా..
మహారాష్ట్ర– 38.5%
కర్ణాటక– 22.5%
ఆంధ్రప్రదేశ్–8.6%
మధ్యప్రదేశ్– 7.2%
తమిళనాడు– 5.9%

**దేశంలో నేరాలూ-ఘోరాలు**

హత్యలు–27,721
కిడ్నాప్‌లు–1,13,564
మహిళలపై దారుణాలు–4,48,211
చిన్నారులపై నేరాలు–1,77,335
సైబర్ నేరాలు–86,420

మహిళలపై నేరాలు ఎక్కడ, ఎలా?
ఉత్తరప్రదేశ్–66,381
మహారాష్ట్ర–47,101
రాజస్థాన్–45,450
పశ్చిమ బెంగాల్–34,691
మధ్యప్రదేశ్–32,342
ఆత్మహత్యలు ఇలా..
మొత్తం ఆత్మహత్యలు 1,71,418
లక్ష కంటే తక్కువ ఆదాయం ఉన్న వారిలో ఆత్మహత్యలు– 1,13,416
ఆత్మహత్యల్లో టాప్–5 రాష్ట్రాలు
మహారాష్ట్ర–22,687
తమిళనాడు–19,483
మధ్యప్రదేశ్–15,662
కర్ణాటక–13,330
పశ్చిమ బెంగాల్–12,819
ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు
కుటుంబ సమస్యలు–31.9 శాతం
ఆరోగ్య సమస్యలు–19 శాతం
ఆల్కహాల్, డ్రగ్స్–7 శాతం
పెండ్లి సంబంధిత సమస్యలు–5.3 %
ప్రేమ వ్యవహారాలు–4.7 శాతం

**నిరుద్యోగుల సూసైడ్లు**

కేరళ–2,191
మహారాష్ట్ర–2,070
తమిళనాడు–1,601
ఉత్తరప్రదేశ్–1,295
నెత్తురోడిన రహదారులు
రోడ్డు ప్రమాదాలు 4,64,029
మృతులు 1,73,826
క్షతగాత్రులు 4,47,969
సాయంత్రం 6–9 గంటల మధ్య ప్రమాదాలు 95,984
మృతుల్లో ఎవరు ఎంతమంది
ద్విచక్రవాహనదారులు 79,533
పాదచారులు 27,586
కార్లు, జీపులు 24,776

**రోడ్డు ప్రమాదాలకు కారణాలు**

ఓవర్ స్పీడ్
ర్యాష్ డ్రైవింగ్
మలుపుజి
ఓవర్ టేకింగ్
ఏ నగరంలో ఎంతమంది మృతులు
ఢిల్లీ–1,457
బెంగళూరు–915
జైపూర్–848

## కరూర్ దుర్ఘటనపై అనుమానాలున్నాయి

చెన్నై



తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులను పరిశీలించేందుకు ఎన్డీయే ఎంపీల కమిటీ మంగళవారం కరూర్ వచ్చింది. ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడింది. రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం, భారీగా జనం రావడంతో దుర్ఘటన చోటుచేసుకున్నట్లు కొందరు సాక్షులు చెప్పారు. విజయ్ ప్రసంగించడం ప్రారంభించిన 3, 4 నిమిషాల్లోనే జనంలో ఒకరి తర్వాత ఒకరు స్పృహతప్పి పడిపోవడం మొదలైందని మరొకరు చెప్పారు. రద్దీలోకి అంబులెన్సులు రావడం అసాధారణ పరిస్థితికి కారణమైందని తెలిపారు. అనంతరం ఎంపీల బృందం కన్వీనర్ హేమమాలిని విలేకరులతో మాట్లాడుతూ... పెద్ద నటుడి ప్రచారానికి చిన్నపాటి రోడ్డును కేటాయించడం న్యాయం కాదన్నారు. పోలీసులు విశాలమైన స్థలాన్ని కేటాయించి ఉంటే ఇలా జరిగేది కాదని, తొక్కిసలాట ఘటనపై అనుమానాలున్నాయని చెప్పారు. కమిటీలో ఎంపీలు అనురాగ్ ఠాకుర్, తేజస్వీసూర్య, బ్రజ్‌లాల్, శ్రీకాంత్ శిందే (శివసేన), అపరాజిత, రేఖాశర్మ, పుట్టా మహేశ్‌కుమార్(తెదేపా) ఉన్నారు. అనురాగ్ ఠాకుర్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ అవసరమన్నారు. త్రుటిలో తప్పిన ప్రమాదం: అంతకుముందు కోయంబత్తూర్ నుంచి 10 కార్లలో బృంద సభ్యులు, భాజపా నేతలు కరూర్ బయలుదేరారు. హేమమాలిని, అనురాగ్ ఠాకుర్, నయినార్ నాగేంద్రన్ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కేజీ పుదూర్ చిన్నియంపాళయంలో ముందు వెళ్తున్న కారు డ్రైవర్ సదన్ బ్రేక్ వేయడంతో దానిని వీరి కారు ఢీకొట్టింది. ఎవరికీ గాయాలు కాలేదు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం**




**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం విధితమేనని,రెండు విడతలలో స్థానిక సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 10 మండలాలు, రెండవ విడుదల 10 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగాలు ఉండేలా చూడాలని అన్నారు .ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ , జెడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, డిపిఓ మదన్ మోహన్ జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ



**పెద్దపల్లి :** జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటి సి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింద ని అన్నా రు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జి ల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడుదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయ ని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగాలు ఉండేలా చూడాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీ ణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎంసిసి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించా లని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘ నలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పో లింగ్ కేంద్రాల ను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణ కు అవసర మైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజే షన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామి నేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామి నేషన్ల స్క్రూటినీ, ఉప సంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలిం గ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహ న కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాల ని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాల ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. డి స్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ×డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ & పీజి కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్ర శాంతంగా ఎన్నికల నిర్వహ ణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు చేపట్టి ఫీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులతో సమయంతో ఎన్నికల జరిగింది అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏసీపీలు రమేష్, కృష్ణ రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధురవనం దోపిడీ



**నల్గొండ :** అది కొండమల్లేపల్లిలోని మండలంలోని కోల్‌ముం తల్‌పహాడ్ గ్రామం. పైగా హైదరాబాద్– నాగార్జునసాగర్ హైవే. ఇంకేముంది పచ్చని భూముల్ని వెంచర్లుగా మార్చేసి.. రంగురంగుల ఫ్లెక్సీలతో కస్టమర్లను బురిడీ కొట్టించి.. ఆఫర్ల పేరుతో ప్లాట్లను అంటగడుతున్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ భారీ ఫామ్ లాండ్ దందాకు తెరలేపింది.మధురవనం పేరుతో ఏకంగా 243 ఫామ్ ల్యాండ్ ప్లాట్లను వెంచర్‌గా చేసి విక్రయాలను మొదలుపెట్టింది. అయితే సదరు వెంచర్ ఏర్పాటుకు కనీస అనుమతులు లేకపోవడం గమనార్హం. అయితే ఈ ఫామ్ ల్యాండ్ అక్రమ దందాకు రెవెన్యూ యంత్రాంగం వంతపాడుతుండడం కొసమెరుపు. వ్యవసాయ భూమిని గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసేందుకు కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం వేదిక అయ్యింది. ఇంత జరుగుతున్నా.. జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొద్దు నిద్రను వీడడం లేదు.కొండమల్లేపల్లి మండలంలోని కోల్‌ముం తల్‌పహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 89, 90,92, 93ల్లో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ ఆధ్వర్యంలో మధురవనం పేరు ఫ్యామ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాటయ్యింది. ఈ వెంచర్‌లో ఒక గుంట దగ్గర నుంచి మొదలు పెడితే.. ఐదారు గుంటల వరకు గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. నిజానికి డీటీసీపీ, రేరా వంటి అనుమతులేవి లేకుండానే ఫామ్ ల్యాండ్ ప్లాట్ల విక్రయాలు జోరందుకున్నాయి.అయితే సదరు వెంచర్ యాజమాన్యం ఇందులో కొత్త తరహా దందాకు తెరలేపింది. రిజిస్ట్రేషన్లు గుంటల్లో చేస్తున్నప్పటికీ.. అమ్మకాలు మాత్రం గజాల లెక్కన డబ్బులు దండుకుంటుండడం గమనార్హం. అయితే ప్రతి ఆదివారం స్పెషల్ ఆఫర్ పేరుతో కస్టమర్లను వెంచర్ వద్దకు తీసుకొచ్చి నాన్‌వెజ్ భోజనం.. రంగురంగుల ఫ్లెక్సీలతో బురిడీ కొట్టించి ప్లాట్లను అంటగట్టేస్తున్నారు. పైగా హైదరాబాద్– నాగార్జునసాగర్ హైవే కావడంతో హైదరాబాద్ మహానగరంతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లా కేంద్రాల నుంచి సైతం కస్టమర్లను కార్లలో తరలించి ప్లాట్లు కొనుగోలు చేసేలా మాయమాటలు చెబుతుండడం కొసమెరుపు.హైదరాబాద్– నాగార్జునసాగర్ హైవేతో భవిష్యత్ అంతా.. ఫ్యూచర్‌లో ఇక్కడ సైతం ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ వంటివి రాబోతున్నాయి. హైదరాబాద్ చుట్టూ పక్కలా భూమి అయిపోయింది. ఇక మిగిలింది ఈ హైవేకే. పైగా నాగార్జునసాగర్ ప్రాజెక్టును హైదరాబాద్ మహానగరం భవిష్యత్‌లో పర్యాటకంగా కలిసిపోయే పరిస్థితి వస్తుందంటూ కస్టమర్లను గాలిలోనే మేడలు కట్టేలా చేస్తున్నారు.వాస్తవానికి సగటు సామాన్యుడు భవిష్యత్ అవసరాల కోసం.. పిల్లల ఫ్యూచర్ కోసం మాత్రమే ప్లాట్లను కొనుగోలు చేస్తుంటారు. ఆ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కస్టమర్లు ప్లాట్లు బుక్ చేసే వరకు వదలడం లేదు.ఈ దందాలో ఏజెంట్లు, దళారులకు భారీగా కమిషన్లు ఇస్తుండడంతో ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఇదే పనిచేస్తూ తొలి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులకు అక్రమ ప్లాట్లను అంటగడుతున్నారు. తీరా ఆ ప్లాట్లలో ఇల్లు కట్టుకోవాలంటే.. మస్తు తిప్పలు పడాల్సి వస్తుంది. దీంతో అప్పుడు లబోదిబోమనడం కస్టమర్ల వంతుగా మారింది. ఈ దందాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం చేష్టలుడిగి చూస్తోంది.

## వృద్ధ మహిళ ఇంట్లో భారీ చోరీ

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ కాలనీలో దారుణమైన చోరీ జరిగింది. ఓ వృద్ధ మహిళ ఇంట్లో నుంచి సుమారు 40 తులాల విలువైన బంగారు బిస్కెట్లు సహా రూ. 8 లక్షల నగదు మాయమయ్యాయి . ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపింది . కుటుంబ సభ్యులు ఈ చోరీ వెనుక ఇంటిలో వృద్ధురాలి దగ్గర కేర్ టేకర్గా పనిచేస్తున్న మహిళపైనే తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తున్నారు . గత మూడు నెలలుగా వృద్ధురాలి వద్ద కేర్ టేకర్గా పనిచేస్తున్న కరీమా బేగం అనే మహిళపైనే ప్రధానంగా అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు . అనుమానితురాలైన కరీమా బేగంను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు . ఈ భారీ చోరీకి సంబంధించి క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు ఇంట్లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఆధారాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు .

## స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల :** అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండ పాటించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు.ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు.అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఏదైన సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్:9666234383 సంప్రదించాలని కోరారు.. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిపిఓ మదన్మోహన్, సంబంధిత అధికారులు, పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్షానికి బలైన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు

**స్పందించిన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్**

**బాధితుడు నరసింహ కుటుంబానికి కు రూ.5 లక్షల ఆర్థిక సహాయం**

**హైదరాబాద్ :** అధికారుల నిర్లక్షానికి అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు నరసింహ బలైనపోయారు.దీనిని అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. స్పందించిన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ బాధితుడు నరసింహ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు.తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన నరసింహ (37 ) జీవీఎల ప్రభుత్వ నిర్లయాల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క కమిషనర్ మరియు డైరెక్టర్(ఆఅండ్యుర్బన్ వలన (ప్రస్తుతం ఉన్న హోర్డింగ్స్ పై టాక్సులు తీసుకోకపోవడం) . ఈ కారణం తో మా సభ్యుడి వద్ద ఉన్న నాలుగు హోర్డింగ్స్ లో ఒకదాన్ని హైడ్రా అధికారులు తొలగించారు. మిగతా హోర్డింగ్స్ కూడా తొలగించబడతాయన్న భయంతో, ఆయనే స్వయంగా మిగతా మూడు హోర్డింగ్స్ ను తొలగించాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల వలన ఆయనకు జీవనాధారమైన ఆదాయం పూర్తిగా కోల్పోయి, భూమి యజమానులకు రెంట్లు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. అప్పులు ఎక్కువై, ఆర్థిక ఇబ్బందులు తీవ్రమయ్యాయి.అతని కుటుంబసభ్యులు తో కొన్ని రోజులు నుంచి నాకు గుండె దడగా ఉంది ఏం అవుతుందం అర్థం అవట్లేదు అని అతని బాధ చెప్పుకోవటం జరిగింది.ఈ ఒత్తిడితో ఆయనకు రక్తపోటు పెరగడం వల్ల మెదడులో రక్తం గడ్డ కట్టి, 18-09-2025న హయత్ నగర్‌లోని సన్‌రైజ్ హాస్పిటల్‌లో చికిత్స కోసం చేరారు. అయితే, చికిత్స పొందుతున్న సమయంలో వన నెల 20 న కన్నుమూశారు.ఈ ఘటన ప్రభుత్వ నిర్లయాల వల్ల నేరుగా జరిగిన దురదృష్టకర పరిణామంగా నిలిచింది.తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తరపున నరసింహ గారి కుటుంబ సభ్యుల పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారికి ఆర్థిక సహాయంగా ?4,00,000/- ఫిక్స్ డిపాజిట్,లక్ష రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. నరసింహకు భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మకు ఘన స్వాగతం

**హైదరాబాద్ :** ఆసియా కప్ ఫైనల్లో అద్భుత ప్రతిభ కనబరిచి టీమిండియాకు విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం తెలిపింది.ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఈ రోజు శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ క్రీడాశాఖ తరపున తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి గారు, ఎండి సోనీ బాలాదేవి గారు తిలక్ వర్మను సత్కరించారు.పాకిస్తాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి, తెలంగాణకే కాకుండా దేశానికి కీర్తి తెచ్చిన తిలక్ వర్మను శివసేనారెడ్డి గారు అభినందించారు. క్లిష్ట పరిస్థితుల్లో జట్టును గెలిపించిన తిలక్ వర్మ ప్రదర్శన యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారని శివసేనారెడ్డి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ, పోలీస్ శాఖ, ప్రోటోకాల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి మంగళవారంనాడు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సి.ఎస్.బి. లో ఎస్సైగా పనిచేసిన ఆర్.రవీందర్ రెడ్డి (42 సంవత్సరాలు), టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎ ఎస్సైగా పనిచేస్తున్న ఎస్. భాస్కరాచారి (42 సంవత్సరాలు), కరీంనగర్ రూరల్ పిఎస్ లో హెడ్ కానిస్టేబుల్ గా కె.వెంకటేశ్వర్లు పనిచేస్తున్న (35 సంవత్సరాలు) లు ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అనంతరం, పోలీస్ కమిషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్(సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పొద్దున్నే ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం మంచిదే..



ఇంట్లో పెద్దలు చాలా మందికి పొద్దున్నే నిద్రలేవగానే గ్లాసుడు నీళ్లు తాగడం అలవాటు. నిజానికి, ఖాళీ కడుపుతో నీరు తాగడం ఆరోగ్యకరమైన అలవాట్లలో ఒకటి . ఈ అలవాటు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కానీ ఇది అందరికీ సరిపోదు. ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు నీళ్లు తాగడం చాలా మందికి అలవాటు. ఇంట్లో పెద్దలు చాలా మంది ఈ అలవాటును పాటిస్తుంటారు. నిజానికి, ఖాళీ కడుపుతో నీరు తాగడం ఆరోగ్యకరమైన అలవాట్లలో ఒకటి . ఈ అలవాటు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కానీ ఇది అందరికీ సరిపోదు. ఉదయం ఖాళీ కడుపుతో నీరు తాగడం మంచి అలవాటు అయినప్పటికీ కొంతమంది ఆరోగ్యానికి ఇది మంచిది కాదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఉదయం నీరు తాగే అలవాటు కూడా మంచిదే కదా? ఈ ప్రశ్న చాలా మందిలో తలెత్తవచ్చు. నీళ్లు త్రాగడం ఖచ్చితంగా చెడు అలవాటు కాదు. కానీ కొన్ని ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు నిద్ర లేచిన వెంటనే ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం వారి ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. దీని వల్ల ప్రయోజనం కంటే హాని ఎక్కువట. కాబట్టి ఖాళీ కడుపుతో నీరు తాగే అలవాటును ప్రారంభించే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది. సాధారణంగా నోటి లేదా దంత వ్యాధులు ఉన్నవారు ఖాళీ కడుపుతో నేరుగా నీళ్లు తాగకూడదు. పయోరియా (చిగుళ్ల వ్యాధి), నోటి పూత, నోటి క్యాన్సర్ వంటి సమస్యలు ఉన్నవారు అస్సలు ముట్టుకోకూడదు. ఈ వ్యాధులు ఉన్నవారిలో నోటిలోని లాలాజలంలో హానికరమైన అంశాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్లకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాంటి వారు ఉదయం నిద్రలేచిన వెంటనే నీరు తాగితే, నీటితో పాటు లాలాజలాన్ని మింగితే, హానికరమైన అంశాలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. అందువల్ల ఇటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు నీరు తాగే ముందు నోటిని బాగా శుభ్రం చేసుకోవాలి. అప్పుడు నోటిలోని బ్యాక్టీరియా, విషపూరిత పదార్థాలు తొలగిపోతాయి. ఆ తర్వాత నీళ్లు తాగడం సురక్షితంగా ఉంటుంది. ఆరోగ్యవంతులైన వ్యక్తులు లాలాజలాన్ని ఉమ్మివేయడం కంటే మింగడం మంచిది. ఎందుకంటే లాలాజలంలోని ఎంజైమ్‌లు జీర్ణ ప్రక్రియను సులభతరం చేస్తాయి. శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అందువల్ల అనవసరంగా లాలాజలాన్ని ఉమ్మివేయడం ఆరోగ్యానికి హానికరం. ఖాళీ కడుపుతో సరిగ్గా నీరు తాగడం, నోటి పరిశుభ్రతను కాపాడుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# ఇది సాధారణ జ్యూస్ కాదు గ్రీన్ బ్లడ్!



గోధుమ గడ్డి గురించి చాలాసార్లు వినే ఉంటారు. ఇది ఎక్కడైనా సులభంగా దొరికే కూరగాయ, పండు కాదు. గోధుమ మొక్క. గోధుమల నుంచి తాజాగా మొలకెత్తిన ఆకులు. ఇది సాధారణ గడ్డిని పోలి ఉంటుంది. అందుకే దీనిని గడ్డి అని పిలుస్తారు. అయితే, దాని పోషక విలువలు, ప్రయోజనాలు మాత్రం ఔషధ మూలికల కంటే అధికం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వైద్య రంగంలో గోధుమ గడ్డి అనేక వీట్‌గ్రాస్‌లో అనేక విటమిన్లు, ఖనిజాలు, అమైనో ఆమ్లాలు, ముఖ్యమైన ఎంజైమ్‌లు ఉన్నాయి. అందుకే దీనిని క్యాన్సర్ నిరోధక ఏజెంట్‌గా పిలుస్తారు. ఇందులో ఇనుము, మెగ్నీషియం, కాల్షియం, అమైనో ఆమ్లాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. గోధుమ గడ్డిలోని పోషకాలు.. శరీరంలోని మలినాలు, టాక్సిన్స్‌ను తొలగిస్తాయి. క్యాన్సర్ కణాలను నివారించడం, తగ్గించడంతో పాటు, గోధుమ గడ్డి రసం తాగడం వల్ల దంత క్షయం నివారించవచ్చు. అధిక రక్తపోటు తగ్గుతుంది. ఆర్థరైటిస్ నొప్పి తగ్గుతుంది. జలుబుకు చికిత్స చేయవచ్చు. వికారం నుండి ఉపశమనం పొందవచ్చు. ఇటీవలి సంవత్సరాలలో గోధుమ గడ్డి అపారమైన ప్రజాదరణ పొందింది. ఎందుకంటే ఇది అనేక వ్యాధుల్ని నివారించడానికి, జీవక్రియ శక్తిని పెంచడానికి, క్యాన్సర్ కణాలను తొలగించడానికి, బరువు తగ్గడానికి, రక్తంలో చక్కెర, రక్తపోటును నియంత్రించడానికి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. క్యాన్సర్ ఒక ప్రమాదకరమైన, ప్రాణాంతక వ్యాధి. గోధుమ గడ్డి క్యాన్సర్ కణాలను నిరోధించే, తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. గోధుమ గడ్డిని ఉపయోగించడం వల్ల క్యాన్సర్‌ను సైతం నివారించవచ్చు అంటున్నారు నిపుణులు. గోధుమ గడ్డిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి.

# గోరు వెచ్చని నీళ్లలో నిమ్మరసం కలిపి తాగితే...



చాలా మంది పొద్దునే గోరువెచ్చని నీటిల్లో నిమ్మకాయ రసం కలుపుని తాగుతారు. గోరువెచ్చని నీటిలో నిమ్మకాయ కలిపి తాగడం ఆరోగ్యానికి నిజంగా మంచిదో? కాదో? చాలా మందికి క్లారిటీ ఉండదు. దీని గురించి ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే.. చాలా మంది పొద్దునే గోరువెచ్చని నీటిల్లో నిమ్మకాయ రసం కలుపుని తాగుతారు. నిజానికి, గోరువెచ్చని నీటిలో నిమ్మకాయ కలిపి తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. ఇది అనేక ఆరోగ్య సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది. బరువు తగ్గడానికి గోరువెచ్చని నీటిలో నిమ్మకాయ కలిపి తాగడం చాలా మంచిది. ముఖ్యంగా,ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. నిమ్మకాయలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రతిరోజు ఉదయం గోరువెచ్చని నీటిలో నిమ్మకాయ రసం కలిపి తాగడం ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

# గుండెపోటు ప్రమాదం వీరిలోనే ఎక్కువట..



ప్రపంచవ్యాప్తంగా సైలెంట్ కిల్లర్.. గుండెపోటు కేసులు, మరణాలు వేగంగా పెరుగుతున్నాయి.. గుండెపోటులు వృద్ధులకు లేదా అనారోగ్యంతో ఉన్నవారికి మాత్రమే పరిమితం కాదు.. అవి ఇతరులకు కూడా ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి, దీనిని విస్మరించకూడదు. ప్రపంచ హృదయ దినోత్సవం నాడు, ఏ వ్యక్తులకు గుండెపోటు ప్రమాదం ఎక్కువగా ఉంది..? ప్రస్తుత కాలంలో.. ముఖ్యంగా యువతలో గుండెపోటు కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 18 మిలియన్ల మంది గుండె సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు.. వీటిలో గుండెపోటు అత్యంత సాధారణ కారణాలలో ఒకటి. దీనికి ప్రధాన కారణాలు అనారోగ్యకరమైన జీవనశైలి, మానసిక ఒత్తిడి, ధూమపానం, ఊబకాయం, అధిక రక్తపోటు, మధుమేహం.. జంక్ ఫుడ్ నిరంతరం తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం, తగినంత నిద్ర లేకపోవడం కూడా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. దీనితో పాటు, జన్యుపరమైన అంశాలు అంటే కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉండటం కూడా ప్రమాదాన్ని అనేక రెట్లు పెంచుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అత్యంత సాధారణ లక్షణాలలో ఛాతీ ఒత్తిడి లేదా బిగుతు, ఎడమ చేయి, మెడ లేదా దవడలో నొప్పి, శ్వాస ఆడకపోవడం, చెమట పట్టడం, తలతిరగడం వంటివి ఉంటాయి. కొంతమందిలో, ఛాతీ బరువు లేదా బలహీనత వంటి లక్షణాలు తేలికపాటివి కావచ్చు.. దీనిని తరచుగా గ్యాస్ లేదా అసిడిటీగా విస్మరిస్తారు. మహిళల్లో గుండెపోటు లక్షణాలు కొద్దిగా భిన్నంగా ఉండవచ్చు, అంటే వెన్ను లేదా కడుపు నొప్పి, వికారం – అసాధారణ అలసట. ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య సహాయం తీసుకోండి. ముందస్తుగా గుర్తించడం, సకాలంలో చికిత్స చేయడం వల్ల ప్రాణాలను కాపాడవచ్చని.. జైన్ వివరించారు.

# ఈ వ్యాధిగ్రస్తులు బెండకాయ తినేముందు ఆలోచించండి

మన రోజువారీ ఆహారంలో తీసుకునే కూరగాయాల్లో బెండకాయ కూడా ఒకటి. ఇందులో ఉండే అనేక రకాల పోషకాల మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ ఈ బెండకాయ అందరికి ఒకే రకమైన ప్రయోజనాలను అందించలేదని.. కొందరికి దీనిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. మన రోజువారీ ఆహారంలో తీసుకునే కూరగాయాల్లో బెండకాయ కూడా ఒకటి. ఇందులో ఉండే అనేక రకాల పోషకాల మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా బెండకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది, మలబద్ధక సమస్య నుంచి ఉపసమనం కలిగిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కాలేయాన్ని ఫ్రీ రాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. గుండె సమస్యల చికిత్సలో చురుకైన పాత్ర పోషించే పాలీఫెనాల్స్ ఉన్నందున గుండె జబ్బులతో సంబంధం ఉన్న వాపును తగ్గించడానికి కూడా ఇది చాలా మంచిది. కానీ బెండకాయ తినే ముందు మీరు కొన్ని విషయాలు తెలుసుకోవలసి ఉంటుంది. ఇది ఎల్లప్పుడూ అందరికీ మంచిది కాకపోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కొన్ని వ్యాధులు ఉన్నవారికి ఇది ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. దీని గురించి డాక్టర్ అనిల్ పటేల్ మాట్లాడుతూ.. మూత్రపిండాల్లో రాళ్లు, ఆర్థరైటిస్, జీర్ణ రుగ్మతలు ఉన్నవారు బెండకాయ తినేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మాత్రమే వీరు వాటిని తినాలి..

లేదంలో వీరు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని చెబుతున్నారు. బెండకాయలో అధిక స్థాయిలో ఆక్సలేట్లు ఉంటాయి. ఇది శరీరంలోని కాల్షియంతో కలిసి కాల్షియం ఆక్సలేట్ రాళ్లను ఏర్పరుస్తాయి. ఇవి సాధారణంగా మూత్రపిండాలలో కనిపించే రాళ్ళు. ఇప్పుడు, మీకు వంశపారంపర్యంగా ఆరోగ్య సమస్య ఉంటే, బెండకాయను తినకుండా ఉండటం మంచిది. మీరు దానిని తింటుంటే, చాలా తక్కువ పరిమాణంలో మాత్రమే తినండి. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం వల్ల కీళ్ల వాతం వస్తుంది. దీనివల్ల తీవ్రమైన నొప్పి కలుగుతుంది. బెండకాయలో ఉండే ఆక్సలేట్లు యూరిక్ యాసిడ్ స్ఫటికీకరణకు సహాయపడతాయి. దీని వల్ల మీ పరిస్థితి మరింత దిగజార్చవచ్చు. కీళ్లవాతంతో బాధపడేవారు బెండకాయల పూర్తిగా దూంగా ఉండండి. ముఖ్యంగా సీతాకాలంలో వాటి జోలికి అస్సలూ వెళ్లకండి. బెండకాలలో ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ, గ్యాస్, ఉబ్బరం, ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్, అజీర్ణం వంటి సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. ఎందుకంటే బెండకాయ తినడం వల్ల వారి సమస్యలు మరింత పెరగవచ్చు. అలా కాదని మీరు బెండకాయలను తింటే కడుపు నొప్పి, అసౌకర్యం కలుగుతాయి. ఈ పరిస్థితులు ఉన్నవారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే బెండకాయలను మీ హారంలో చేర్చుకోండి.




# రోజూ ఖాళీ కడుపుతో ఓ యాపిల్ పండు తింటే..



రోజుకొక్క యాపిల్ తింటే డాక్టర్‌తో పని ఉండదని వైద్యులు చెప్పడం మీరు అనేక సార్లు వినే ఉంటారు. కెలోరీలు, పీచు, సి-విటమిన్, కాపర్, పొటాషియంలతో యాపిల్ మంచి పోషకాహారం. రోజుకొక్క యాపిల్ తింటే డాక్టర్‌తో పని ఉండదని వైద్యులు చెప్పడం మీరు అనేక సార్లు వినే ఉంటారు. కెలోరీలు, పీచు, సి-విటమిన్, కాపర్, పొటాషియంలతో యాపిల్ మంచి పోషకాహారం. మలబద్ధక సమస్యను నివారిస్తుంది. ఇది రక్తపోటును క్రమబద్ధం చేస్తుంది. అగ్న్యాశయానికి (పాంక్రియాజ్) మంచిది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంట, తాపం, బాధల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మంచి పోషకాలతో దండిగా ఉంటుంది. అందుకే త్వరగా ఆకలి వేయదు.బరువు తగ్గాలనుకునేవారికి యాపిల్ మంచి ఎంపిక. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఒక ఆపిల్ తింటే, అది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.యాపిల్ ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో ఒక యాపిల్ తింటే పెద్ద మొత్తంలో ఫైబర్ అందుతుంది. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువు తగ్గడానికి యాపిల్స్ చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకుంటే వీటిని ఖచ్చితంగా మీ ఆహారంలో చేర్చుకోవాలి. రోజూ యాపిల్ తింటే అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలో కూడా సహాయపడుతుంది.

# బిజినెస్

## కొత్త గరిష్టాలకు చేరిన బంగారం, వెండి ధరలు



దేశంలో బంగారం, వెండి ధరలు కొత్త రికార్డు గరిష్ఠాలకు చేరుకున్నాయి. సోమవారం దేశ రాజధానిలో వెండి ధరలు ఏకంగా రూ.7,000 పెరిగి కిలోకు రూ.1.50 లక్షలకు చేరుకోగా, బంగారం కూడా రూ.1,19,500కు చేరుకుని కొత్త గరిష్ట స్థాయికి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది.వెండి ధరలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ పెరిగాయి. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రూ. 1.60 లక్షల(అన్ని పన్నులు కలిపి)కు చేరుకుంది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి రూ. 920 పెరిగి 10 గ్రాములకు రూ.1,19,964 (అన్ని పన్నులతో సహా)గా ఉంది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం పది గ్రాములు రూ. 850 పెరిగి రూ. 1,07,831(అన్ని పన్నులతో సహా)కి చేరింది. గ్లోబల్ మార్కెట్లలోనూ ఇదే పరిస్థితి ఉంది. బంగారం, వెండి రెండూ భారీగా పెరుగుతున్నాయి. స్పాట్ గోల్డ్ దాదాపు 2 శాతం పెరిగి ఔన్సు 3,824.61 డాలర్లకు ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. వెండి ఔన్సు 2 శాతం కంటే ఎక్కువగా పెరిగి 47.18 డాలర్లకు చేరుకుంది. ప్రధానంగా అమెరికా డాలర్ బలహీనపడటం, అమెరికా ఫెడ్ రేట్ల కోత అంచనాలు, భౌగోళిక రాజకీయ, ఆర్థిక అనిశ్చితి, వెండికి పారిశ్రామికంగా అధిక డిమాండ్ ఏర్పడటం, వెండి సరఫరా తగ్గడం, సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లు, రూపాయి విలువ బలహీనపడటం వంటి అంశాలు వెండి, బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి.

## పోషకాహారం కోసం జొమాటో సరికొత్త ఫీచర్




ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో సోమవారం కొత్త ఫీచర్‌ను ప్రారంభించింది. కస్టమర్లు ఆర్డర్ చేసే సమయంలో పోషకాలతో ఉన్న ఆహారం ఎంచుకునేందుకు వీలుగా 'హెల్తీమోడ్' అనే ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఈ ఫీచర్ ద్వారా కస్టమర్లు ఆర్డర్ చేసే ఫుడ్‌లోని పోషక విలువలకు సంబంధించిన రేటింగ్ తెలుసుకునే అవకాశం ఉంటుంది. వంటకాలకు ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్, సూక్ష్మపోషకాల ఆధారంగా లో నుంచి సూపర్ వరకు ఆరోగ్యకరమైన స్కోరు ఉంటుంది. జొమాటో యాప్ ప్రకారం, ప్రోటీన్ సాంద్రత, పదార్థాల నాణ్యత, వంట పద్ధతి, కార్బోహైడ్రేట్ నాణ్యత, ఇతర అంశాల ఆధారంగా స్కోరు ఉంటుంది. జొమాటో పేరెంట్ ఎటర్నల్ సీఈఓ దీపిందర్ గోయల్ దీని గురించి మాట్లాడుతూ.. కస్టమర్లు ఫుడ్ ఆర్డర్ చేసుకునే ప్రక్రియను మరింత సులభతరం చేశాం. కానీ ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం అందించేందుకు ఇప్పటిదాకా సరైన అవకాశం లేదు. ఈ లోటును భర్తీ చేయాలనే ఉద్దేశంతోనే హెల్తీమోడ్ ఫీచర్ ప్రారంభించాం. దీని ద్వారా ఆహార పదార్థాలకు స్కోర్ ఉంటుంది. ప్రస్తుతం ఈ సదుపాయం గురుగ్రామ్‌లో మాత్రమే ఉంది. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఇతర నగరాల్లోనూ అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు.

# భారత జీడీపీ అంచనాను 6.7 శాతానికి పెంచిన ఈవై



ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత జాతీయోత్పత్తి(జీడీపీ) అంచనాలను పెంచుతున్నట్లు ప్రముఖ ప్రొఫెషనల్ సర్వీసెస్ సంస్థ ఈవై తాజా నివేదికలో తెలిపింది. 'ఎకానమీ వాచ్ ' నివేదిక ప్రకారం, జూన్ త్రైమాసికంలో వృద్ధి మెరుగ్గా ఉండటం, వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణల నేపథ్యంలో గతంలో అంచనా వేసిన 6.5 శాతం నుంచి దేశ జీడీపీ 6.7 శాతం పెరుగుతుందని భావిస్తున్నట్లు వెల్లడిం చింది. తొలి త్రైమాసికంలో వాస్తవ జీడీపీ వృద్ధి 7.8 శాతమని ప్రభుత్వం ప్రకటించడం, జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలో డిమాండ్ పుంజుకుందని, ముఖ్యంగా దేశ ఎగుమతులను ప్రభావితం చేసే గ్లోబల్ సవాళ్లను ఈ పరిణామాలు పరిమితం చేశాయని నివేదిక అభిప్రాయపడింది. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకుంటే దేశ జీడీపీ 2025-26లో 6.7 శాతం వృద్ధి ఉంటుందని ఆశిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. కొనసాగుతున్న అమెరికా టారిఫ్ సంబంధిత అనిశ్చితులు, సరఫరా అంతరాయం వల్ల భారత్‌కు ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలతో వాణిజ్య అవకాశాలు పెరుగుతాయి. ముఖ్యంగా యూఎస్, చైనాతో ఉన్న అంతర్జాతీయ వాణిజ్యం విధానాలను పునఃపరిశీలించడానికి వీలును కల్పిస్తాయి. ఎగుమతుల విషయంలో భారత్ అమెరికాపై, కొంతవరకు చైనాపై ఆధారపడి ఉంది. బ్రిక్స్ దేశాలలో మరిన్ని అవకాశాలను అన్వేషిస్తూ, అమెరికా, చైనా రెండింటిపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా భారత్ తన ఎగుమతులను, దిగుమతి వనరులను ఇతర మార్కెట్లకు మళ్లించాల్సిన సమయం వచ్చిందని ఈవై ఇండియా ప్రధాన సలహాదారు డీకే శ్రీవాస్తవ అన్నారు.

# ప్రపంచ అత్యంత విలువైన కార్ల కంపెనీల టాప్-10 జాబితాలో మారుతీ సుజుకి




దేశీయ ప్యాసింజర్ కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకి అరుదైన ఘనతను సాధించింది. ప్రపంచంలోనే అత్యంత విలువైన టాప్-10 వాహన తయారీ కంపెనీల జాబితాలో చోటు దక్కించుకుంది.. దాదాపు 57.6 మిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ. 511 కోట్ల) మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో జాబితాలో ఎనిమిదవ స్థానాన్ని సొంతం చేసుకుంది. ఇది వోక్స్‌వ్యాగన్, ఫోర్డ్, జనరల్ మోటార్స్ లాంటి ఆటోమేకర్లను అధిగమించి. మారుతీ సుజుకి కంపెనీ మార్కెట్ విలువ పెరిగేందుకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, ప్రధానంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల చర్యలు ఇందుకు దోహదపడ్డాయి. దేశీయ వాహన మార్కెట్లో మారుతీ సుజుకి బడ్జెట్ ధరల కార్లతో ఎక్కువమందిని ఆకర్షిస్తోంది. తాజా జీఎస్టీ సంస్కరణలతో తక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న కార్లపై జీఎస్టీ సుమారు 10 శాతం తగ్గడంతో కంపెనీకి చెందిన ఆల్టో, ఎస్-ప్రెస్సో, వ్యాగన్‌ఆర్ వంటి కార్లు మరింత సరసమైన ధరకు చేరాయి. దీంతో ఎక్కువమంది వినియోగదారులు మారుతీ సుజుకి కార్లు కొనేందుకు భారీగా బుకింగ్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే కంపెనీ మార్కెట్ విలువ గణనీయంగా పెరిగింది. ప్రపంచ ఆటోమేకర్స్ ర్యాంకుల్లో అమెరికాకు చెందిన టెస్లా 1.4 ట్రిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో టయోటా (314 బిలియన్ డాలర్లు), మూడవ స్థానంలో బీవైడీ (134.06 బిలియన్ డాలర్లు), నాలుగవ స్థానంలో ఫెరారీ (92.7 బిలియన్ డాలర్లు), ఐదవ స్థానంలో బీఎండబ్ల్యూ (61.3 బిలియన్ డాలర్లు), ఆరవ స్థానంలో మెర్సిడెస్ బెంజ్(59.8 బిలియన్ డాలర్లు) ఉన్నాయి. ఏడో స్థానంలో హోండా(59 బిలియన్ డాలర్లు), ఎనిమిదవ స్థానంలో మారుతీ సుజుకి(57.6 బిలియన్ డాలర్లు), తొమ్మి దవ స్థానంలో జనరల్ మోటార్స్(57.1 బిలియన్ డాలర్లు), ఫోక్స్‌వ్యాగన్(55.7 బిలియన్ డాలర్లు)తో పదో స్థానంలో ఉంది.

# శ్రీలంకతో తొలి మ్యాచ్.. భారత తుది జట్టు ఇదే!




మహిళల టీ20 ప్రపంచకప్-2025కు తెరలేచింది. తొలి మ్యాచ్‌లో గౌహతి వేదికగా భారత్-శ్రీలంక జట్లు తలపడతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక కెప్టెన్ చామరి అథపట్టు తొలుత హర్మన్ సేనను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలి పోరుకు భారత స్టార్ పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ దూరమైంది. 29 ఏళ్ల రేణుకా ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమవుతున్నట్లు తెలుస్తోంది. కానీ టాస్ సందర్భంగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఆటగాళ్లంతా ఫిట్‌గా ఉన్నారని, కాంబినేషన్ పరంగా తుది జట్టును ఎంపిక చేశామని పేర్కొనడం గమనార్హం. అయితే కాలిమడమ గాయం నుంచి కోలుకున్న రేణుకా ఇటీవలే ఆస్ట్రేలియా సిరీస్‌తో తిరిగి కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఆ సిరీస్‌లో మొత్తం మ్యాచ్‌లు ఆడిన రేణుకా.. ఈ మెగా టోర్నీకి ముందు వార్మప్ మ్యాచ్‌లలో కూడా భాగమైంది. అయితే తొలి పోరుకు దూరమైనప్పటికి తదుపరి మ్యాచ్‌లలో రేణుకా ఆడే అవకాశముంది. మరోవైపు ప్లేయింగ్ ఎలెవన్‌లో తెలుగు అమ్మాయి శ్రీ చరణికి చోటు దక్కింది. కడపకు చెందిన చరణి ఇటీవల కాలంలో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోంది. ఈ క్రమంలోనే వరల్డ్‌కప్ జట్టులో ఈ యువ ఆఫ్ స్పిన్నర్ భాగమైంది. కాగా ఈ మ్యాచ్‌లో భారత్ కేవలం ఇద్దరు ఫాస్ట్ బౌలర్లతో మాత్రమే బరిలోకి దిగింది. అమన్ జ్యోత్ కౌర్, క్రాంతి గౌడ్ పేస్ బౌలర్లుగా ఉన్నారు. మొత్తం ముగ్గురు స్పిన్నర్లు ఉన్నారు. శ్రీలంక మహిళల ప్లేయింగ్ చమరి అతపత్తు(కెప్టెన్), హాసిని పెరీరా, హర్షిత సమరవిక్రమ, విష్మి గుణరత్నే, కవిషా దిల్హరి, నీలాక్షి డి సిల్వా, అనుష్క సంజీవని(వికెట్ కీపర్), అచ్చిని కులసూర్య, సుగండిక కుమారి, ఉదేశిక ప్రబోధని, ఇనోకా రనవీర

భారత మహిళల తుది జట్టు : ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్(వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమంజోత్ కౌర్, స్నేహ రాణా, క్రాంతి గౌడ్, శ్రీ చరణి

## ప్రపంచ ఛాంపియన్లతో పోటీకి జట్టును ప్రకటించిన పాకిస్తాన్




అక్టోబర్ 12 నుంచి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ సౌతాఫ్రికాతో జరుగబోయే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం 18 మంది సభ్యుల పాకిస్తాన్ జట్టును ఇవాళ (సెప్టెంబర్ 30) ప్రకటించారు. కెప్టెన్‌గా షాన్ మసూద్ కొనసాగనుండగా.. ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లు (ఆసిఫ్ అఫ్రిది (ఎడమ చేతి ఆర్థోడాక్స్ స్పిన్నర్), ఫైసల్ అక్రమ్ (ఎడమచేతి చైనామాన్ బౌలర్), రోహైల్ నజీర్ (వికెట్ కీపర్-బ్యాటర్)) జట్టులో చోటు దక్కించుకున్నారు. చెత్త రికార్డు (12 మ్యాచ్‌ల్లో కేవలం 3 విజయాలు) ఉన్నప్పటికీ.. షాన్ మసూద్‌ను కెప్టెన్‌గా కొనసాగించడం విశేషం. మసూద్‌తో పాటు అబ్దుల్లా షఫీక్, ఇమామ్ ఉల్ హక్ బ్యాటింగ్ ఆర్డర్‌లో టాప్-3లో ఉండగా... బాబర్ ఆజమ్, మొహమ్మద్ రిజ్వాన్, కమ్రాన్ గులామ్, టీ20 జట్టు కెప్టెన్ సల్మాన్ అఘా, సౌద్ షకీల్, రోహైల్ నజీర్ మిడిలార్డర్‌లో చోటు దక్కించుకున్నారు. బౌలింగ్ విషయానికొస్తే.. పాక్ సెలెక్టర్లు ఈ సిరీస్ కోసం ఏకంగా ఐదుగురు స్పిన్నర్లను (నౌమన్ అలీ, సాజిద్ ఖాన్, అబ్రార్ అహ్మద్, ఆసిఫ్ అఫ్రిది, ఫైసల్ అక్రమ్) ఎంపిక చేశారు. పేస్ బౌలింగ్ విభాగానికి షాహీన్ అఫ్రిది నాయకత్వం వహిస్తుండగా.. ఆమిర్ జమాల్, హసల్ అలీ, ఖుర్రమ్ షెహజాద్ ఇతర సభ్యులుగా ఉన్నారు. 2025-27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌ను సౌతాఫ్రికా ఈ సిరీస్‌తోనే ప్రారంభించనుంది. ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌లో పాక్‌కు కూడా ఇదే తొలి పరీక్ష. ఈ సిరీస్ కోసం సౌతాఫ్రికా జట్టు పాకిస్తాన్‌లో పర్యటించనుంది. తొలి టెస్ట్ అక్టోబర్ 12 నుంచి లాహోర్‌లో.. రెండో టెస్ట్ అక్టోబర్ 20 నుంచి రావల్పిండిలో ప్రారంభమవుతాయి. గత డబ్ల్యూటీసీలో పాకిస్తాన్ 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగే విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో చిట్టచివరి స్థానంలో నిలిచింది.

పాక్ పర్యటనలో సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ తర్వాత మూడు మ్యాచ్‌ల టీ20, వన్డే సిరీస్‌లు కూడా ఆడనుంది. పరిమిత ఓవర్ల సిరీస్‌ల కోసం సౌతాఫ్రికా జట్లను ఇదివరకే ప్రకటించగా.. పాక్ జట్లకు ప్రకటించాల్సి ఉంది.

**సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ కోసం పాకిస్తాన్ జట్టు:**


షాన్ మసూద్ (కెప్టెన్), ఆమిర్ జమాల్, అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, ఆసిఫ్ ఆఫ్రిది, బాబర్ ఆజమ్, ఫైసల్ అక్రమ్, హసన్ అలీ, ఇమామ్-ఉల్-హక్, కమ్రాన్ గులాం, ఖుర్రం షెహజాద్, మహ్మద్ రిజ్వాన్ (%ుఎ%), నౌమాన్ అలీ, రోహైల్ నజీర్ (%ుఎ%), సాజిద్ ఖాన్, సల్మాన్ అలీ ఆఘా, సౌద్ షకీల్, షాహీన్ షా అఫ్రిది

# స్పోర్ట్స్

## పాకిస్తాన్ క్రికెటర్లకు షాక్ ఇచ్చిన పీసీబీ




ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో ఓటమి తర్వాత పాకిస్తాన్ ఆటగాళ్లకు పీసీబీ షాక్ ఇచ్చింది. ఆటగాళ్లకు ఇచ్చిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను సస్పెండ్ చేసింది. దాంతో జాతీయ ఆటగాళ్లు ఇకపై ఏ విదేశీ టీ20 లీగ్, ఫ్రాంచైజీ తరఫున ఆడేందుకు అనుమతి ఉండదు. పీసీబీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సయ్యద్ సమీర్ అహ్మద్ ఆటగాళ్లు విదేశీ లీగ్‌లకు బదులుగా దేశీయ క్రికెట్, అంతర్జాతీయ మ్యాచ్‌లపై దృష్టి పెట్టాలని సూచించారు. పీసీబీ నిర్ణయంతో పాకిస్తాన్ అగ్రశ్రేణి క్రికెటర్లను ప్రభావితం చేస్తుంది. ఈ సంవత్సరం ఆస్ట్రేలియా బిగ్ బాష్ లీగ్‌లో బాబర్ ఆజం, షాహీన్ షా అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్, ఫహీమ్ అష్రఫ్, షాదాబ్ ఖాన్ పాల్గొనాల్సి ఉంది. హరిస్ రౌఫ్‌తో పాటు ఇతర ఆటగాళ్లు ఐఎల్ టీ20 లీగ్‌లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఎన్‌వోసీలను సస్పెన్షన్‌కు కారణాలను పీబీసీ వెల్లడించలేదని.. ఆసియా కప్‌లో జట్టు పేలవ ప్రదర్శనతో బోర్డు తక్షణ ప్రతిచర్యలు తీసుకున్నట్లుగా క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. పాక్ మీడియా సైతం ఇదే విషయాన్ని వెల్లడించింది. పాకిస్తాన్-భారత్ మధ్య జరిగిన ఆసియా కప్‌లో ఫైనల్‌లో భారత్ విజయం సాధించింది. మరో రెండు బంతులు ఉండగానే టీమిండియా లక్ష్యాన్ని ఛేదించి.. ఐదు వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించింది. కుల్దీప్ యాదవ్ పాక్ బ్యాటింగ్‌ను కుప్పకూల్చగా.. తిలక్ వర్మ (69నాటౌట్), శివమ్ దూబే (33) భారత్‌ను విజయం వైపు నడిపించారు. భారత్ వరుసగా రెండోసారి ఆసియా కప్‌ను నెగ్గింది. యూఏఈ వేదికగా జరిగిన ఆసియా కప్‌లో భారత్ వరుసగా మూడుసార్లు పాకిస్తాన్‌ను ఓడించింది. ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా, ఫహీమ్ అష్రఫ్, హసన్ అలీతో సహా మితగా ఆటగాళ్లు లాహోర్‌కు చేరారు. ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పీసీబీ అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. పీసీబీ నిర్ణయం డొమెస్టిక్ క్రికెట్, జాతీయ జట్టుకు ప్రాధాన్యతలో మార్పులను సూచిస్తుందని క్రికెట్ నిపుణులు పేర్కొంటున్నారు. పాకిస్తాన్‌లో ఫ్రాంచైజీ క్రికెట్ ఆటగాళ్లకు ఒక ప్రధాన అవకాశం. అయితే, ఆశ్చర్యకరంగా భారత్‌తో ఓటమి తర్వాత ప్రతిసారీ ఇలాంటి వార్తలు వెలుగులోకి రావడం ఆశ్చర్యకరంగా ఉన్నది. అయినప్పటికీ పాకిస్తాన్ క్రికెట్ మౌలిక సదుపాయాల్లో ఎలాంటి మెరుగు కనిపించడం లేదని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. జట్టు పరిస్థితి దిగజారుతూనే ఉందని.. పలుసార్లు పీసీబీ చైర్మన్.. కొన్నిసార్లు కెప్టెన్, మరికొన్ని సార్లు కోచ్‌లను భర్తీ చేస్తారని.. ఆటగాళ్లపై విశ్వాసం చూపించడానికి బదులుగా వేటు వేస్తారంటూ విమర్శలు వస్తున్నాయి. అయితే, ఎన్‌వోసీలను రద్దు చేసిన నేపథ్యంలో ఆటగాళ్లు తిరుగుబాటు చేస్తారా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇంతకు ముందు సైతం ఇలాంటి పరిస్థితే ఎదురైంది. పాకిస్తాన్ ఆటగాళ్లు తిరుగుబాటు చేయడంతో పీసీబీ దిగివచ్చింది. సస్పెన్షన్ ముఖ్యంగా పరిమిత అవకాశాలున్న తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్న యువ, ప్రతిభావంతులైన ఆటగాళ్లను ప్రభావితం చేస్తుందని పేర్కొంటున్నారు.




# ప్రశాంత్ వర్మ సినిమా.. శుక్రాచార్యుడిగా ప్రముఖ నటుడు

'హనుమాన్' సినిమా తర్వాత దర్శకుడు ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'తో బిజీగా ఉన్నారు. అయితే, ఇదే చిత్రంతో పాటు ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో అధీర, మహాకాళి మూవీస్ కూడా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా మహాకాళి చిత్రం నుంచి ఒక అప్‌డేట్ ఇచ్చారు. శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్న నటించనున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా మహాకాళి సినిమాని చాలారోజుల క్రితమే ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు ప్రశాంత్ వర్మ స్టోరీ మాత్రమే అందిస్తున్నారు. దర్శకురాలు పూజ కొల్లూరు తెరకెక్కిస్తున్నారు. అక్షయ్ ఖన్నా రీసెంట్‌గా వచ్చిన ఛావా సినిమాలో ఔరంగజేబు పాత్రలో మెప్పించిన విషయం తెలిసిందే. ఇండియాలోనే తొలి లేడీ సూపర్ హీరో మూవీగా మహాకాళి రానుందని ప్రచారం జరుగుతుంది.




# కాంతార హీరోయిన్ రుక్మిణి వసంత్ అడ్వెంచరస్ సర్ఫింగ్.. ఎక్కడికెళ్లిందో మరి..!

కొన్ని రోజులుగా కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో మార్మోగిపోతున్న పేరు రుక్మిణి వసంత్ దీనిక్కారణం ఈ బెంగళూరు భామ నటిస్తోన్న కాంతార చాప్టర్ 1. అక్టోబర్ 2న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా కన్నడ, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవలే విడుదల చేసిన కాంతార ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తుండగా.. ఇందులో రుక్మిణి వసంత్ కనకవతి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలియజేశారు మేకర్స్. కాగా ఇన్ని రోజులుగా షూటింగ్ కమిట్‌మెంట్స్, ప్రమోషన్స్‌తో బిజీబిజీగా గడిపిన రుక్మిణి వసంత్ కాంతార చాప్టర్ 1 విడుదలకు ముందు కాస్త రిలాక్సింగ్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. బ్లాక్ సూట్ స్పోర్ట్స్ వేర్‌లో సముద్రతీరనా సర్ఫింగ్ చేసింది. సముద్ర అలలు సాగర తీరానికి ఉధృతంగా కొట్టుకువస్తున్నా ఏ మాత్రం భయపడకుండా స్నగ్ డైవింగ్ సూట్‌లో అడ్వెంచరస్ రైడ్ చేసి ఔరా అనిపిస్తోంది. సర్ఫ్‌బోర్డుపై ప్రొఫెషనల్ అథ్లెట్‌లా చాలా కాన్ఫిడెంట్‌గా రైడ్ చేసింది. ఫ్యామిలీతో కలిసి బీచ్ తీరాన సరదాగా షికారు చేసింది.

# 'ఆర్యన్' టీజర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్

కోలీవుడ్ హీరో విష్ణు విశాల్ ఏకంగా ఆరు భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టి ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నాడు. విభిన్న కథలు ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. విష్ణు విశాల్ నటిస్తున్న సినిమాల్లో 'ఆర్యన్' ఒకటి. ప్రవీణ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీని ఆర్యన్ రమేష్, సుబ్రా సమర్పణలో విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మిస్తోంది. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, వాణి భోజన్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. డైరెక్టర్ సెల్వరాఘవన్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతుండగా.. 'ఆర్యన్'లో విష్ణు విశాల్ పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా నటిస్తున్నాడు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన టీజర్ సెప్టెంబర్ 30న విడుదల కాబోతున్నట్లు తెలుపుతూ చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా షేర్ చేశారు. ఇక ఇందులో విష్ణు విశాల్ గన్ పట్టుకుని కూర్చొని ఉండగా.. చుట్టూరా మాస్క్ ధరించిన కొంతమంది వ్యక్తులు ఉన్నారు. పోస్టర్‌లో.. "పర్‌ఫెక్ట్ పోలీస్ ఆఫీసర్.. ఓ హత్య కేసులోని నేరగాళ్లను పట్టుకోగలడు. రేపు ఫస్ట్ క్లూ ఇవ్వబోతున్నాం" అని రాసుకొచ్చారు. ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో అక్టోబర్ 31న థియేటర్స్‌లోకి రాబోతుంది.






# ఆ సీన్లు కట్.. మళ్లీ ఓటీటీలోకి నయనతార వివాదాస్పద సినిమా అన్నపూరణి..!

లేడీ సూపర్ స్టార్ నయనతార టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం అన్నపూరణి నయనతార 75వ ప్రాజెక్టుగా వచ్చిన ఈ చిత్రాన్ని నీలేష్ కృష్ణ డైరెక్ట్ (డెబ్యూ) చేశాడు. సనాతన బ్రాహ్మణ అమ్మాయి అయిన అన్నపూరణి తన ఇంటి నుండి బయటకు వెళ్లి దేశంలోనే అతిపెద్ద, ఉత్తమ చెఫ్ కావాలని బలంగా కోరుకుంటుంది.

అన్నపూరణి తన కలలను సాధించడానికి ఎలా ముందుకు వస్తుందనే నేపథ్యంలో సాగే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విశ్వహిందూ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ గతేడాది ఈ సినిమాను తొలగించింది. నయనతార క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఈ మూవీ మళ్లీ ఓటీటీలోకి రీఎంట్రీ ఇచ్చింది. రేపటి నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. అయితే కేవలం హిందీలో మాత్రమే అందుబాటులో ఉండనుంది.

గతంలో వివాదానికి కారణమైన సన్నివేశాలను మేకర్స్ తొలగించారు. ఈ నేపథ్యంలో మూవీ రన్‌టైం 10 నిమిషాలు తగ్గింది. అన్నపూరణి 2 గంటల 15 నిమిషాల టైంతో జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుందన్నమాట. ఈ సినిమా చుట్టూ వివాదం నెలకొని ఇప్పటికే ఏడాదిన్నర దాటింది. మరి ఇన్నాళ్లకు తిరిగి ఓటీటీలోకి వస్తున్న నయనతార సినిమాను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. జియో స్టూడియోస్, నాడ్ స్టూడియోస్, ట్రైడెంట్ ఆర్ట్స్ బ్యానర్లపై జతిన్ సేతి, ఆర్ రవిచంద్రన్ సంయుక్తంగా నిర్మించారు. జై, సత్యరాజ్, కేఎస్ రవికుమార్, రెడిన్ కింగ్‌స్లే, అచ్యుత్ కుమార్, కుమారి సచు, రేణుక, కార్తీక్ కుమార్, సురేశ్ చక్రవర్తి కీలక పాత్రల్లో నటించారు. ఎస్ థమన్ సంగీతం అందించాడు.

# 'మ్యాంగో పచ్చ' సినిమా టీజర్ అప్డేట్ ఇచ్చిన కాజల్

కన్నడ యంగ్ హీరోయిన్ కాజల్ కుందర్ వరుస అవకాశాలు అందుకుంటూ క్రేజీ బ్యూటీగా మారింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'మ్యాంగో పచ్చ' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ మూవీతో కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ మేనల్లుడు సంచిత్ సంజీవ్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఇందులో మాలాశ్రీ, మయూర్ పటేల్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. వివేకా దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని సుప్రియాన్వి పిక్చర్స్, కెఆర్‌జి స్టూడియోస్ బ్యానర్స్‌పై కార్తీక్, యోగి రాజ్, సుప్రియాన్వి నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నవంబర్ 5న విడుదల కాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన కాజల్ అప్డేట్స్ రిలీజ్ చేస్తోంది. 'మ్యాంగో పచ్చ' టీజర్ సెప్టెంబర్ 12: 34గంటలకు రాబోతున్నట్లు తెలుపుతూ.. ప్రపంచంలోకి 'మ్యాంగో పచ్చ' మొదటి అడుగు పడబోతోంది. దీనిని కిచ్చా సుదీప్ లాంచ్ చేయనున్నారు అని వెల్లడించింది. దీంతో నెటిజన్లు ఫైర్ ఎమోజీలు షేర్ చేస్తున్నారు.



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com